మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## మాజీ మంత్రి హరీష్‌రావుపై ఫ్లెక్సీలు సరికాదు

### -బిఆర్ఎస్ నేత వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి

**రామచంద్రాపురం, ఆగస్టు 16, ప్రభాతవార్త:** రాష్ట్ర రాజదాని హైద్రాబాద్‌లో మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావుపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల తీరుపై బిఆర్ఎస్ నేత వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆదర్శ్‌రెడ్డి మాట్లాడుతూ రైతు రుణమాఫీపై మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, గతంలో రైతు రుణమాఫీపై సిఎం రేవంత్‌రెడ్డి 31వేల కోట్లు అని చెప్పి కేవలం 17 వేల కోట్లనే మాఫీ చేశారని దుయ్యబట్టారు. 47 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేస్తానని 22 లక్షల మంది రైతుల రుణాలను మాఫీ చేసి రైతులను కాంగ్రెస్ దగా చేసిందని మండిపడ్డారు. రుణమాఫీపై రైతులు ఎక్కడ తిరగబడతారో అన్న అనుమానాలతో రైతుల మరసు మార్చేందుకు హరీష్‌రావుపై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. హరీష్‌రావు ఎప్పుడు రాజీనామా చేస్తున్నావని ప్రశ్నిస్తున్న కాంగ్రెస్ నాయకులు అప్పట్లో సిఎం రేవంత్‌రెడ్డికి హరీష్‌రావు ఏమని సవాల్ విసిరారో విసిరాలో తెలుసుకుని విమర్శించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలతో పాటు 2 లక్షల రుణాలను మాఫీ చేసి తన చిత్తశుద్దిని నిరూపించుకోవాలని హితువు పలికారు. 6 పథకాలలో కోతలు, విద్యుత్ కోతలతో ప్రజలు విసుగుచెందారని ఆదర్శ్‌రెడ్డి గుర్తు చేశారు.

## నేడు గజ్వేల్‌లో ప్రైవేట్ ఆసుపత్రులు బంద్

### -అత్యవసర సేవలు అందిస్తాం

### -ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ ఎలిశాల లింగం

**గజ్వేల్, ఆగస్టు 16 (ప్రభాతవార్త):**
దేశ వ్యాప్తంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం గజ్వేల్ పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రులు బంద్ పాటించడం జరుగుతుందని ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ ఎలిశాల లింగం, కార్యదర్శి డాక్టర్ కె.మహిపాల్, సలహాదారులు డాక్టర్ బి.సుజాత, సీనియర్ వైద్యులు డాక్టర్ పెంటాచారి, డాక్టర్ నరేష్‌బాబు, డాక్టర్ మల్లయ్యలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలకత్తాలో ట్రైనీ వైద్యురాలిపై అత్యాచారం చేసిన నేపథ్యంలో దేశ వ్యాప్తంగా జరుగుతున్న బంద్‌కు తాము మద్దతు తెలుపుతూ గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ఉన్న అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు బంద్ పాటించడం జరుగుతుందన్నారు. అత్యవసర సేవలు అందిస్తామని తెలిపారు.

## బాలికల గురుకుల పాఠశాలలో కలెక్టర్ తనిఖీ


విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్ మను చౌదరి

**సిద్దిపేట,ప్రభాతవార్త ప్రతినిధి:**
సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని చింతమడక గ్రామంలోని మహాత్మా జ్యోతి బాపూలే వెనకబడిన తరగతుల బాలికల గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యాలయంలో విద్యార్థుల సమస్యలను ఉన్నాయని..విద్యార్థుల,ఉపాధ్యాయుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. విద్యాలయానికి వచ్చే రహదారి, కాంపౌండ్ వాల్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. డార్మిటరీ లేకపోవడంతో తరగతి గదిలోనే ఉంటున్న విద్యార్థుల కోసం ప్రత్యేకంగా 15 బాత్‌రూంలు, 15 మరుగుదొడ్లు నిర్మించడంతో పాటు విద్యుత్ దీపాలు అమర్చాలని ప్రిన్సిపల్ మాధవిని ఆయన ఆదేశించారు. అనంతరం డార్మింటరీని సందర్శించి విద్యార్థుల కోసం ఉపయోగిస్తున్న బియ్యం,కూరగాయలు,పప్పులు,కోడిగుడ్లు ఇతర వంట సామాన్లను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన వేడివేడి ఆహారం అందించాలన్నారు. విద్యార్థులతో కలిసి కూర్చోని భోజనం చేశారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు సరిగా ఆహారం తీసుకోకపోతే శారీరకంగా ఎదగలేరన్నారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ హరికిరణ్‌కుమార్, ఎంపిడిఓ మురళిధర్‌శర్మ, తదితరులు ఉన్నారు.

## పేద ఆడకూతుళ్లకు కళ్యాణ లక్ష్మి వరం

### -మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు

**పాపన్నపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త:** బీద ఆడకూతుళ్లకు కళ్యాణ లక్ష్మి పథకం ఒక వరం లాంటిదని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై 45 మంది మహిళలకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణి చేశారు.

**-కేటిఆర్ దిష్టిబొమ్మ దగ్దం...**

మండల కేంద్రమైన పాపన్నపేటలోని చంద్రబోస్ విగ్రహం వద్ద బిఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు దిష్టిబొమ్మను దగ్దం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడపడుచులను అవమానపరుస్తూ మాట్లాడిన కేటిఆర్‌ను తెలంగాణలో తిరగనివ్వమని హెచ్చరించారు. ఆర్టీసి బస్సుల్లో మహిళలు పని లేకున్నా ఊరికే తిరిగాడుతున్నారని చెప్పడం మహిళలను అవమానించడం కాదా అని ప్రశ్నించారు. కేటిఆర్‌కు మహిళలు తగు రీతిలో బుద్ది చెప్పడం తధ్యమన్నారు. ఇదిలా ఉండగా ఇటీవల మృతి చెందిన జకర్ కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ రైతు కమిటి జిల్లా అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, మండల అధ్యక్షులు గోవింద్ నాయక్, మాజీ జడ్పీటిసి సభ్యులు మల్లప్ప, జిల్లా అధికార ప్రతినిధి శ్రీకాంతప్ప, నాయకులు ప్రశాంత్‌రెడ్డి, శ్రీనివాస్, రాము, గౌస్, నరేందర్ గౌడ్, కిషన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కళ్యాణ లక్ష్మి చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే రోహిత్‌రావు

## కెటిఆర్ దిష్టిబొమ్మ దహనం


కెటిఅర్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న దృశ్యం

**బెజ్జంకి, ఆగస్టు 16,ప్రభాతవార్త :**
మహిళలను కించపరిచేలా వ్యాఖ్యాలు చేసిన మాజీ మంత్రి కెటిఅర్ వెంటనే మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్ డిమాండ్ చేశారు.రాష్ట్ర మహిళల సౌకర్యార్థం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు పథకంపై పథకాన్ని వినియోగించుకుంటున్న రాష్ట్ర మహిళలైపై కెటిఅర్ చేసిన అనుచిత వ్యాఖ్యాలకు నిరసనగా శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెటిఅర్ వెంటనే మహిళలకు క్షమాపణ చెప్పాలని లేదంటే నిరసనలు ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కనగండ్ల జ్యోతి, శానగొండ శ్రావణ్, మాంకాళి ప్రవీణ్, మానాల రవి, లింగాల లక్ష్మణ్, శానగొండ శరత్, మధుసూదన్‌రెడ్డి, హరికృష్ణ,సంతోష్, సంతోష్‌గౌడ్, మధు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

**సంగారెడ్డిలో :**

రాష్ట్ర మహిళల పట్ల బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారాక రామారావు అనుచిత వాఖ్యలకు నిరసనగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు శుక్రవారం (మహిళలు పవిత్రంగా జరుపుకునే వరలక్ష్మి వ్రతాల రోజు) పట్టణంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించి కేటిఆర్ దిష్టిబొమ్మను దగ్దం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు తోపాజి అనంత కిషన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మమిళలకు ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడాన్ని జీర్ణించుకోని బిఆర్ఎస్ నేతలు మహిళలు ఆర్టీసి బస్సుల్లో డాన్స్‌లు చేస్తున్నారని పేర్కొనడం మహిళలను విమర్శించడం కాదా అని ప్రశ్నించారు. కేటిఆర్ వెంటనే రాష్ట్ర మహిళలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొంగుల రవి, కూన సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## కంగ్టిలో స్వచ్చందంగా బంద్

**కంగ్టి, ఆగస్టు 16 ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన కంగ్టిలో శుక్రవారం హిందువులు, సుభాష్ చంద్రబోస్ కూడలి నుంచి ఛత్రపతి శివాజీ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ర్యాలీలో బంగ్లాదేష్ లో జరుగుతున్న అల్లర్లకు మద్దతుగా కంగ్టిలో స్వచ్చందంగా, వ్యాపారాన్ని బంద్ పాటించారు. వారు అక్కడ సృష్టించిన అలన్లర్లు భారత దేశం మద్దతు తెలిపి వారికి, అక్కడ ఉన్న గుడి గోపురాలను రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాజామాజీ ఎంపీపీ సంగీత వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణ, మధు, ప్రవీణ్, భూంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కంగ్టిలో ర్యాలీ నిర్వహిస్తున్న వ్యాపారస్తులు తదితరులు

## ఉమ్మడి మండలంలో దంచి కొట్టిన వాన

### -మరో రెండు రోజులు వర్షం కురిసే అవకాశం

**పుల్కల్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** ఉమ్మడి పుల్కల్ మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం రాత్రికి భారీ వర్షం కురిసింది. చౌటకూరులో 10 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయింది. మండలంలోని ఆయా గ్రామాల్లో రైతులు సాగు చేసుకుంటన్న పంటలు నీట మునిగాయి. రానున్న 2 రోజులు వర్షం కురిసే అవకాశాలు ఉన్నాయిని వాతావరణ శాఖ ప్రకటించింది. గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడుతాయని ప్రకటించి ఉమ్మడి పుల్కల్ మండలాన్ని ఎల్లో అలర్ట్స్ జారీ చేసింది. అత్యవసరమైతే తప్ప గడప దాటకూడదని సూచించింది. నైరుతి గాలుల ద్రోణి ప్రభావంతో మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు.

## విద్యుత్ నియంత్రికల ఆయిల్ చోరి


విద్యుత్ నియంత్రికలను పరిశీలిస్తున్న ఎస్ఐ నారాయణగౌడ్

**చిన్నశంకరంపేట,ఆగస్టు 16,ప్రభాతవార్త:**
రెండు విద్యుత్ నియంత్రికలను గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేసిన సంఘటన మండల పరిది ధరిపల్లి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ నారాయణగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. .. ధరిపల్లి గ్రామ రైతులు ఉదయం వ్యవసాయ పొలం వద్దకు వెళ్లగా బోర్లు నడవలేదు. దీంతో విద్యుత్ నియంత్రిక వద్దకు వెళ్లి చూడగా రెండు విద్యుత్ నియంత్రికలు ధ్వంసంమై ఉన్నాయి. వెంటనే గ్రామ విద్యుత్ నిర్వాహకుడు బిక్షపతికి సమాచారం అందించగా స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలాన్ని ఎస్ఐ నారాయణగౌడ్ పరిశీలించారు. నియంత్రికలోని ఆయిల్, విద్యుత్ కాయిల్స్‌ను దుండగులు ఎత్తుకెళ్లారని ఆయన తెలిపారు. బిక్షపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నారాయణగౌడ్ తెలిపారు.

## శ్రీ విద్యాధరి క్షేత్రంలో వైభవంగా మూల నక్షత్ర విశేష పూజలు

### -వరాల తల్లిగా శ్రీ విద్యాధరి అమ్మవారు

### -విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తజనం


విశేష అలంకరణలో శ్రీ విద్యాసరస్వతి అమ్మవారు


అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

**వర్గల్, ఆగస్టు 16 (ప్రభాతవార్త):**
వర్గల్ మండలకేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ విద్యాధరి క్షేత్రంలో శ్రావణమాస పర్వదినం సందర్భంగా శుక్రవారం శ్రీ విద్యాధరి అమ్మవారు శ్రీ వరలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే అమ్మవారి జన్మ నక్షత్రమైన మూల నక్షత్రం కలిసిరావడంతో భక్తులు విశేష సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకోవడంతో పాటు తమ పిల్లలకు అక్షర స్వీకారం చేయించారు. ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని క్షేత్రంలో అమ్మవారికి విశేష అభిషేకం, చండీ హోమం, లక్ష పుష్పార్చన, ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి మూల నక్షత్ర విశేష పూజలకు వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య అకురార్పణ చేయగా శ్రావణ శుక్రవారం పర్వదినం సందర్భంగా అమ్మవారు వరాల తల్లిగా భక్తులకు దర్శనమిచ్చినట్లు స్పష్టం చేశారు. పెద్ద సంఖ్యలో క్షేత్రానికి తరలివచ్చిన భక్తులతో శంభుగిరి కొండలు, క్షేత్ర సముదాయం అమ్మవారి నామ స్మరణతో మార్మోగగా ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి, శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యస్వామి, శ్రీ లక్ష్మిగణపతి, శ్రీ శనైశ్చర, శ్రీ శంభు లింగేశ్వరస్వామి క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు. ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.

## మిత్తి డబ్బుల కోసం అన్న వదినను కట్టేసిన తమ్ముడు


హనుమాన్ దేవాలయం వద్ద అన్న వదినను కట్టేసిన దృశ్యం

**సిద్దిపేట అర్బన్, ఆగస్టు 16, ప్రభాతవార్త :**
మిత్తి డబ్బుల కోసం అన్న వదినను తోడబుట్టిన తమ్ముడు కుటుంబీకులను చెట్టుకు కట్టేసి సంఘటన సిద్దిపేట జిల్లా కేంద్రంలోని నాసర్‌పూర్‌లో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి.దొంతరబోయిన పర్శరాములు, దొంతరబోయిన కనకయ్య స్వయన అన్నదమ్ములు. కనకయ్య వద్ద అన్న పర్శరాములు రూ. 1.20 వేలు అప్పుగా తీసుకున్నారు. లక్ష రూపాయాలు తిరిగి చెల్లించారని తెలిపారు. మిగిలినరూ.20 వేలతో పాటు మిత్తి డబ్బుల చెల్లింపులో గొడువ జరగడంతో డబుల్‌బెడ్ రూంలు కెసిఅర్ నగర్‌లో నివాసం ఉంటున్న పర్శరాములను స్థానిక కౌన్సిలర్ మాట్లాడాలని పిలిచినట్లు తెలిపారు. కౌన్సిలర్ సమక్షంలో ఇద్దరు గొడవకు దిగడంతో బయటకు వెళ్లాలని కౌన్సిలర్ సూచిండంతో అక్కడి నుంచి వెళ్లి పోతున్న పర్శరాములు అతని భార్యను కనకయ్య అతని కుమారుడు భాను పట్టుకొని హనుమాన్ దేవాలయం వద్దకు లాక్కెల్లి కట్టేసికొట్టినట్లు వివరించారు. ఈ మేరకు బాధితుల ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ సీఐ లక్ష్మిబాబు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## గంజాయి సేవిస్తున్న ముగ్గురు వ్యక్తులు అరెస్టు


విలేకరులతో మాట్లాడుతున్న చేర్యాల సీఐ శ్రీను

**కొమురవెల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త :**
కొమురవెల్లి గ్రామ శివారులో గంజాయి సేవిస్తున్నరనే సమాచారంతో ఎస్ఐ లింగంపల్లి రాజుగౌడ్,పోలీసు సిబ్బందితో కలిసి గంజాయి సేవిస్తున్న ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కొమురవెల్లి పోలీసు స్టేషన్‌లో చేర్యాల సీఐ ఎల్.శ్రీను, ఎస్ఐ రాజుగౌడ్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. కొమురవెల్లి వైన్స్‌ల్ పని చేస్తున్న కామారెడ్డికి చెందిన కంకణాల భరత్‌కుమార్ హైదారాబాద్‌లో క్యాబ్ డ్రైవర్‌గా పని చేస్తున్న కామారెడ్డికి చెందిన చిటికే నాగరాజు హైదాబాద్‌లోని ఫతేనగర్ నుంచి గంజాయి తీసుకవచ్చి తన స్నేహితుడు భరత్‌కుమార్‌కు ఇవ్వడంతో పాటు పైసల కోసం కొమురవెల్లికి చెందిన లింగంపల్లి దుర్గయ్యకు గంజాయి ఇవ్వగా ముగ్గురు కలిసి గంజాయి సేవిస్తున్న క్రమంలో కొమురవెల్లి ఎస్ఐ తన సిబ్బదితో కలిసి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. నాగరాజు నుంచి 40 గ్రాముల గంజాయి. సెల్‌ఫోన్, భరత్‌కుమార్ నుంచి సెల్‌ఫోన్, దుర్గయ్య వద్ద నుంచి గంజాయి తాగేందుకు తాటి ఆకులతో తయారు చేసిన చిల్లాను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. గంజాయి సేవిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్న ఎస్ఐ రాజుగౌడ్, సిబ్బందిని సీఐ అభినందించారు. సీపీ ద్వారా త్వరలో రివార్డును అందజేస్తామన్నారు.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ దామోదర్**

**మర్కుక్, ఆగస్టు 16 ప్రభాతవార్త:** ప్రజలు ఎవరైనా ఇంటికి తాళం వేసి వేరే ఊర్లకు వెళ్ళే సమయంలో జాగ్రత్తలు పాటించాలని మర్కుక్ ఎస్ఐ దామోదర్ తెలిపారు. జిల్లాలో గత వారం రోజులుగా తాళం వేసి ఉన్న ఇళ్ళలో చోరీలు ఎక్కువయ్యాయని అన్నారు. ప్రజలు అప్రమత్తమై ఎక్కడికి వెళ్ళినా పక్క ఇంటి వారికి తెలుపాలని, అలాగే విలువైన వస్తువులు, నగదు, బంగారం ఉంటే వారికి అప్పగించాలని సూచించారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే 100 లేదా మర్కుక్ పోలీస్ స్టేషన్ నెం.8712667464, ఎస్ఐ 8712667341 నెంబర్లకు సమాచారం అందించాలని సూచించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

### -విలేఖరులతో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే

**సంగారెడ్డి టౌన్, ఆగస్టు 16, ప్రభాతవార్త:**
రాష్ట్ర ముఖ్యమంత్రి ఆమెరికా పర్యటన ముగించుకుని రాష్ట్రానికి వచ్చాక మతి దొబ్బినట్లుందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్‌లు విమర్శించారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు మాట్లాడుతూ భారత దేశంలోని ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా రేవంత్‌రెడ్డిలా ఒల్గర్‌గా మాట్లాడరన్నారు. అమలు కాని హామీలను చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ చేసిన హామీలను అమలు చేయకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వానికి కర్రు కాల్చి వాత పెట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. హరీష్‌రావుపై రేవంత్‌రెడ్డి చేసిన వాఖ్యలు సరికాదని,6 గ్యారంటీలను అమలు చేస్తే రాజీనామా చేస్తానని సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో హరీష్‌రావు రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరారని గుర్తు చేశారు. కాంగ్రెస్ చేసిన వాగ్దానాలలో ఏది కూడా సరిగ్గా అమలు చేయలేదని, అందుకు సిఎం రేవంత్‌రెడ్డి సిగ్గుపడాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతులు కాకమీద ఉన్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ మంత్రులు, శాసన సభ్యులు గ్రామాల్లో పర్యటిస్తే అడ్డుకునేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రైతులకు రైతు బంధు ఇప్పటి వరకు ఇవ్వలేదని, పంటలు పండాక రైతు బందు ఇస్తారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేసే వరకు బిఆర్ఎస్ ప్రజల పక్షాన ఉంటుందని గుర్తు చేశారు.


విలేఖరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

## గ్యాస్ గోదాం భవనాన్ని తరలించండి

### -మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే జీఎంఆర్


మంత్రి ఉత్తమ్‌కుమార్‌ను కలిసి విజ్ఞప్తి చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరు,ఆగస్టు 15,ప్రభాతవార్త:**
పటాన్‌చెరు పట్టణంలో జనావాసాల మద్య గల ప్రభుత్వ హెచ్‌పి గోదాం భవనాన్ని వేరే ప్రాంతానికి తరలించాలని కోరుతూ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పటాన్ చెరు ఎమ్మెల్యే జీఎంఆర్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం హైదరబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో ఎమ్మెల్యే జీఎంఆర్ భేటి అయ్యారు. జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా పటాన్‌చెరు పట్టణంలోని గోదాం భవనం వరకు విస్తరణ జరుగుతుందని, దీంతో పాటు గోదాం పక్కనే గల పాత తహసీల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ కార్యాలయం ఏర్పాటు కాబోతుందని మంత్రి దృష్టికి తిసుకెళ్లారు. నిత్యం వందలాది మంది ప్రజలు రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వస్తారని, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా మండల పరిధిలోని రామేశ్వర బండ శివారులో గ్యాస్ గోదాంకు స్థలాన్ని కేటాయించి తరలించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలోనే ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేస్తామని తెలిపారు. అనంతరం మంత్రి సూచనల మెరకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమీషనర్ దేవేంద్ర సింగ్ చౌహాన్ కలిసి ప్రతిపాదన అందచేశారు.

**రేషన్ డీలర్ల రాష్ట్ర మహాసభలకు హాజరుకండి**

రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 27న పటాన్‌చెరు పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించ తలపెట్టిన రచ్చ సాయి సదస్సుకు హాజరు కావాలని కోరుతూ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఆహ్వాన పత్రికను అందచేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయికోటీ రాజు పాల్గొన్నారు.

**నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించండి : ఎమ్మెల్యే జీఎంఆర్**

పటాన్‌చెరు నియెజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహాకు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నాడు హైదరబాద్‌లోని మంత్రి నివాసంలో కలిసి నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులను వివరించారు. ప్రధానంగా మౌలిక సదుపాయాల ఏర్పాటుకు నిధులు కేటాయించాలని కోరారు. పటాన్‌చెరు పట్టణంలో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. నూనత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏర్పాటుకు చోరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.

## సారు అన్నం తినలేక పోతున్నాం

### -బోరున విలపిస్తున్న విద్యార్థులు

### -పట్టించుకోని అధికారులు

#### -సమస్య బయటికి రాకుండా విద్యార్థులను బెదిరిస్తున్న సిబ్బంది

**సిద్దిపేట అర్బన్, ఆగస్టు 16, ప్రభాతవార్త :**
కార్పోరేట్ విద్యాసంస్థల పేరిట వేలకు వేలు ఫీజు గుంజుతూ నాణ్యమైన ఆహారం అందించకపోవడంతో విద్యార్థులు బోరున విలపించిన సంఘటన సిద్దిపేట శ్రీ చైతన్య పాఠశాల హాస్టల్‌లో గురువారం రాత్రి చోటు చేసుకుంది. శ్రీ చైతన్య పాఠశాలలో చదువుతున్న విద్యార్థి ఇంటికి తీసుకొని వెళ్దామని పేరెంటు అక్కడికి వెళ్లగా అతనిని చూసిన విద్యార్థులు ఒక్కసారిగా తన వద్దకు వచ్చి అన్నం బాగాలేదని బోరున విలపించారు. ఈ విషయం తెలుసుకున్న విలేకర్లు హాస్టల్ వద్దకు వెళ్లగా విద్యార్థులు బోరున విలపిస్తు హాస్టల్‌లో ఉండలంటే భయం వేస్తుందని తెలిపారు. ఉడికి ఉడకని అన్నం నీళ్ల చారుతో తిన లేక కొంత మంది విద్యార్థులు ఉపవాసం ఉంటున్నారని తెలిపారు. హాస్టల్ వడ్డించే అన్నం తినలేక తల్లిదండ్రులకు చెప్పుకోలేక ఇబ్బంది పడాల్సి వస్తుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నత చదవులు చదువుతారని పెద్ద పెద్ద కార్పోరేట్ పాఠశాలల్లో పిల్లలను చేర్చితే నాణ్యమైన తిండి పెట్టక బోరున విలపించేలా చేస్తున్న విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. పాఠశాలలను, హాస్టళ్లను పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు పట్టించుకోకుండా యజామన్యాలకు వంతమాడుతున్నారన తెలిపారు. పట్టణంలో మెయిన్ రోడ్డులలో ఉన్న హాస్టళ్ల విద్యాశాఖ,ఫుడ్ సేఫ్టీ, మున్సిపల్ అధికారులకు కనిపించడం లేదా అని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించిన తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


కనీస నాణ్యత లేని ఉడికీ ఉడకని అన్నం

## పెండింగ్ పనులను వేగవంతం చేయాలి : కొంతం దీపిక



జోనల్ కమిషనర్ రవికిరణ్‌తో బేటీ అయిన కార్పోరేటర్ కొంతం దీపిక

**కంటోన్మెంట్,ఆగస్టు 16 ప్రభాతవార్త:** మోండా డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్నపెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక జిహెచ్‌ఎంసి జోనల్ కమిషనర్ రవికిరణ్‌కు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆమె జోనల్ కమిషనర్,ఇంజనీర్లతో కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రోడ్లు, నాలాలు, శానిటేషన్ సమస్యలు అస్తవ్యస్థంగా ఉన్నాయని ఆయన దృష్టికి తెచ్చారు. మోండా మార్కెట్‌లో పబ్లిక్ టాయిలెట్స్‌కూడా అస్తవ్యస్థంగా ఉన్నాయన్నారు. వాటిని తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని ఆయన దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ డిఈ శ్రీనివాస రావ్, ఏఈ రవిందర్ నాయక్, బిజెపి నేత కొంతం నరేశ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## హైడ్రా కమిషనర్ సేవలు మరువలేనివి : ముప్పిడి గోపాల్

**కంటోన్మెంట్,ఆగస్టు 16 ప్రభాతవార్త:** చెరువులు, నాలాలు, అక్రమణలకు గురి కాకుండా హైడ్రా కమిషనర్ ఏ.వి.రంగనాథ్, సేవలు అభినందనీయమని బోయిన్‌పల్లి మార్కెట్ తొలి మాజీ చైర్మన్,సీనియర్ కాంగ్రెస్ నేత ముప్పిడి గోపాల్ తెలిపారు. హైడ్రా కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన కొద్ది రోజులో ్లనే వేల కోట్ల రూపాయల విలువ చేసే చెరువుల స్థలాలను ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేపట్టినందుకు వాటిపై కొరడ జులిపించి ప్రభుత్వ ఆస్థులను కాపాడినందుకు శుక్రవారం ముప్పిడి గోపాల్ హైడ్రా కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

## కార్వాన్ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడిగా రఘునాథ్



నూతన అధ్యక్షులు గంజి రఘునాథ్‌ను సన్మానిస్తున్న దృశ్యం.

**మెహిదీపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త :** కార్వాన్ పద్మశాలి యువజన సంఘం నూతన అధ్యక్షులుగా గంజి రఘునాథ్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు.ఈ మేరకు కార్వాన్ మార్కండయ భవన్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో పద్మశాలి సంఘం గౌరవ సభ్యులు కడిగె పాండయ్య, ప్రతినిధుల సమక్షంలో యువజన సంఘం అధ్యక్షులుగా గంజి రఘునాథ్‌ను, ప్రధాన కార్యదర్శిగా ఉత్తరపల్లి దయానంద్, ఉపాధ్యక్షులుగా జితేందర్‌లను ఎన్నుకోవడం జరిగింది. మరో రెండు రోజుల్లో యువజన విభాగానికి సంబంధించిన పూర్తి సభ్యులను ప్రకటిస్తామని తెలిపారు. అనంతరం అధ్యక్షులు గంజి రఘునాథ్ మాట్లాడుతూ..కార్వాన్ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులుగా తనను ఎన్నుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తన ఎన్నికకు సహకరించిన కుల పెద్దలకు, పద్మశాలి,యువజన సంఘం సభ్యులందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో పద్మశాలి సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి కావలి గణేష్

**దుండిగల్, ఆగస్టు 16 ప్రభాతవార్త:** మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు, దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్ బిఆర్‌ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ చేరిన గణేష్‌కు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పార్టీ కండువాకప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా హన్మంతరావు మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధియే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వ పనిచేస్తోందన్నారు. కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి, బొంగునూరి కిషోర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, దుండిగల్ మున్సిపల్ అధ్యక్షులు నవీన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్‌రెడ్డి, మల్లేష్‌యాదవ్, అమరం ముత్యంరెడ్డి, ఆకుల ప్రేమ్‌కుమార్, శ్రీనివాస్, గోపాల్ యాదవ్, శ్రీశైలంముదిరాజ్, సిరగాళ్ళ బాబు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యం కోసం కమ్యూనిస్టులు పోరాడాలి : సాంబశివరావు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు

**ఎల్.బి.నగర్, ఆగస్టు 16 ప్రభాతవార్త:** భారతదేశ పటిష్టత ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కమ్యూనిస్టులు పోరాటాలు చేయాలని సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కే.సాంబశివరావు పిలుపునిచ్చారు. నాగోల్ డివిజన్ బండ్లగూడ గిరిప్రసాద్ భవన్‌లో మేడ్చల్ జిల్లా సిపిఐ పార్టీ నిర్మాణ మహాసభ నిమ్మల నరసింహ అధ్యక్షత జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశసమగ్రత, ప్రజాసామ్యపరిరక్షణ కోసం, దేశవ్యాప్తంగా కమ్యూనిస్టులు, ప్రజాస్వామ్యవాదులు, ఐక్యంగా ఉద్యమించవలసిన సమయం ఆసన్నమైందన్నారు, దేశంలో మతోన్మాదం, మనువాదులకు వ్యతిరేకంగా ఐక్యపోరాటాలు చేస్తూ, దేశసమగ్రతను కాపాడాలని కోరారు. దేశ ప్రధాని అనుసరిస్తున్న కార్మిక, కర్షక, విద్యార్థి, రైతు, యువజన, వ్యతిరేక విధానాలను ప్రతిఒక్కరూ వ్యతిరేకించాలన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు ఎన్.బాలమల్లేష్, నాయకులు దశరథ, జిల్లా పార్టీ కార్యదర్శి సాయిలు గౌడ్, సహాయకార్యదర్శి దామోదర్‌రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు బొడ్డుపల్లి కృష్ణ, రచ్చ కిషన్, ఉమామహేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యూసుఫ్, ఏసురత్నము, ఆర్.కృష్ణమూర్తి, స్వామి, టి.శంకర్, హరినాథరావు, ప్రమీల, గిరిజ, తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, ఆగస్టు 16 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలోని జల్‌పల్లి మున్సిపాలిటీకి చెందిన పలువురు సిఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి చెక్కులను పంపిణీ చేశారు. జిల్లెలగూడ ఆర్‌సిఐ రోడ్డులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎనిమిది మంది లబ్ధిదారులకు రూ.3.62 లక్షల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ బిఆర్ఎస్ అధ్యక్షులు యాంజాల జనార్ధన్, హమీద్ షర్ఫుద్దీన్, నాయకులు యాంజాల అర్జున్, సయీద్ పటేల్, పోలెమోని నాగేశ్ ముదిరాజ్, ఎం.ఎ.హుస్సేన్‌లతో పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పగలు రెక్కీ... రాత్రి చోరీ...



నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న సొత్తును పరిశీలిస్తున్న డిసిపి వినీత్ తదితరులు

**గచ్చిబౌలి, ఆగస్టు 14 ప్రభాతవార్త**

పగలు రెక్కీ నిర్వహించి తాళం వేసి ఉన్న ఇళ్లను గుర్తించి రాత్రి వేళల్లో చోరీలకు పాల్పడుతున ్న ఇద్దరు నిందితులను సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల్లో ప్రధాన దొంగ గతంలో 53చోరీలకు పాల్పడిన నేరస్థుడు కాగా, గత మూడు నెలల క్రితం జైలు నుంచి విడుదలైన నిందితుడు మరో 11 చోరీలకు పాల్పడ్డాడు. చందానగర్‌లో ఓ ఇంట్లో చోరీకి పాల్పడిన ఈ నేరస్థులను పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను మాదాపూర్ డిసిపి కార్యాలయంలో డిసిపి వినీత్ శుక్రవారం వెల్లడించారు.. కర్ణాటక రాష్ట్రం హుబ్లీకి చెందిన దార్ల నేహేమియా ఆలియాస్ బ్రూస్‌లీ(27) పాత నేరస్థుడు. నగరంలోని మేడ్చల్‌లో నివాసం ఉండే బ్రూస్‌లీ డబ్బు సంపాదన కోసం చోరీలు చేయసాగాడు. పగలు రెక్కీ నిర్వహించి రాత్రి వేళల్లో ఇళ్ల తాళాలు పగులగొట్టి చోరీలకు పాల్పడుతున్నాడు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల పరిధిలో 53 చోరీలకు పాల్పడిన బ్రూస్‌లీ గతంలో 10 సార్లు అరెస్టు అయ్యి జైలుకు వెళ్లాడు. గత మే 2వ తేదీన జైలు నుంచి విడుదలైన బ్రూస్‌లీ తిరిగి చోరీలకు పాల్పడసాగాడు. గత మూడు నెలల వ్యవధిలో 11 ఇళ్ల దొంగతనాలకు పాల్పడ్డాడు. ఈనెల 10వ తేదీన చందానగర్‌లో తన స్నేహితులు కురవ నగేష్‌తో పాటు మరొకరితో కలిసి ఓ ఇంట్లో చోరీకి పాల్పడ్డాడు. చందానగర్‌లో ఉండే వెంకటేశ్వరరావు అనే వ్యక్తి తన కుమార్తెను ఎయిర్‌పోర్టులో వదిలివచ్చేందుకు కుటుంబంతో 10వ తేదీ రాత్రి వెళ్లాడు. తిరిగి 11వ తేదీ తెల్లవారు జామున 4 గంటల ప్రాంతంలో ఇంటికి వచ్చి చూడగా, ఇంటి తాళాలు పగులగొట్టి ఇంట్లో ఉన్న సొత్తు చోరీ చేశారు. బాధితుడి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న చందానగర్ పోలీసులు ఈ చోరీని బ్రూస్‌లీ, అతని స్నేహితులు చేసినట్లు గుర్తించి బ్రూస్‌లీతో పాటు అతని స్నేహితుడు నగేష్‌ను అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి 25లక్షల రూపాయల విలువైన 25 తులాల బంగారు ఆభరణాలు, 400 గ్రాముల వెండి, 2 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన బ్రూస్‌లీ పోలీసులకు మోస్ట్ వాంటెడ్ దొంగ అని, తన 18వ ఏట నుంచే దొంగతనాలు చేయడం ప్రారంభించిన బ్రూస్‌లీ ఇప్పటి వరకు 64 చోరీలకు పాల్పడ్డాడని డిసిపి తెలిపారు. బ్రూస్‌లీ మీద పిడి యాక్ట్ నమోదు చేస్తామని డిసిపి తెలిపారు

## ఐఏఆర్ఈ, ఎమ్మెల్లార్‌ఐటిఎం, ఫార్మసీ కళాశాల ఎదుట విద్యార్థి సంఘాల ఆందోళన



విద్యార్థి సంఘాల నాయకులను అడ్డుకుంటున్న పోలీసులు

**దుండిగల్, ఆగస్టు 16 ప్రభాతవార్త:** నగరశివారు దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఏరోనాటికల్ ఇంజనీరింగ్, మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఫార్మసీ కళాశాలల ముందు విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగాయి. సీట్ల విషయంలో విద్యార్థుల తల్లిదండ్రులకు కళాశాలల నిర్వాహకుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. కళాశాలల నిర్వాహకుల నుండి సరియైన స్పందన రాకపోగా తల్లిదండ్రులపై దౌర్జన్యానికి దిగినట్లు తెలుసుకున్న విద్యార్థి సంఘాలు కళాశాల వద్ద చేరుకున్నాయి. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగారు. కళాశాలలోనికి రాకుండా బౌన్సర్లు, బారికేడ్లు అడ్డుగా పెట్టడంతో అవి దూకి లోనికి ప్రవేశించేందుకు యత్నించగా పోలీసులకు విద్యార్థి సంఘాల నాయకుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. వర్షంను సైతం లెక్క చేయకుండా ఆందోళన కొనసాగించిన కళాశాలల నిర్వాహకుల నుండి ఎటువంటి స్పందన లేదని, సీట్ల విషయంలో లక్షల రూపాయలు చెల్లించిన సీట్లు లేవంటూ అన్యాయంగా మాట్లాడుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. విద్యార్థులను మోసగిస్తున్న మర్రి రాజశేఖర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవడంతో పాటు కళాశాలల గుర్తింపును రద్దు చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

## ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో జీవించాలి : ఎమ్మెల్యే శ్రీగణేష్



బోయిన్‌పల్లి దుర్గా భవాని ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

**కంటోన్మెంట్,ఆగస్టు 16 ప్రభాతవార్త:** ప్రజలు ఎల్లప్పుడు, ఆరోగ్యంగా సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకున్నట్లు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. శ్రావణ వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకొని శుక్రవారం న్యూ బోయిన్‌పల్లి కడక్‌పురా శ్రీ సిద్ధిదాత్రి దుర్గా భవానీ ఆలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు, పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆనందబాబు, ముప్పిడి మధుకర్,శివ, మల్లేశ్ పాల్గొన్నారు.

## దొంగిలించిన 40 సెల్‌ఫోన్లు గుర్తింపు

**ఎల్.బి.నగర్, ఆగస్టు 16 ప్రభాతవార్త:** వివిధ ప్రాంతాలలో దొంగలు ఎత్తుకెళ్లిన సెల్‌ఫోన్లను ఎట్టకేలకు పోలీసులు పట్టుకున్నారు. సుమారు 40 సెల్‌ఫోన్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దొంగతనానికి గురైన, కంపించకుండాపోయిన సెల్‌ఫోన్లను గుర్తించడానికి కొత్తగా అమల్లోకి వచ్చిన సెంటర్ ఎక్విప్మెంట్ ఐడెంటిటి రిజిస్టర్ ద్వారా సరూర్‌నగర్ పోలీసు 40 సెల్‌ఫోన్లను గుర్తించినట్లు ఇన్స్పెక్టర్ సైదిరెడ్డి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గత నెల రోజుల్లో సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి తప్పిపోయిన, దొంగిలించబడిన 40 మొబైల్‌ఫోన్‌లను గుర్తించారు. వివిధ ప్రాంతాలలో చోరీకి గురైన వివరాలను బాధితులు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఆయా మొబైల్ ఫోన్‌లను సిఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్లను బ్లాక్ చేశారు. ఆయా మొబైల్లను వివిధ రాష్ట్రాలు, జిల్లాలలో గుర్తించి తక్కువ సమయంలో వాటిని రికవరీ చేశారు. మొబైల్‌ఫోన్లు పోయినట్లు ఫిర్యాదు చేసిన వారిని శుక్రవారం సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి ఇన్స్పెక్టర్ సైదిరెడ్డి వారికి ఫోన్లను అందజేశారు. మొబైల్ ఫోన్లను అందజేయడం పట్ల బాధితులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ కే. యాదగిరి, డిటెక్టివ్ సబ్‌ఇన్స్పెక్టర్ వి.శ్రావన్‌కుమార్ పాల్గొన్నారు.

## కష్టపడి పని చేస్తే తప్పకుండా గుర్తింపు లభిస్తుంది

**బేగంబజార్, ఆగస్టు16ప్రభాతవార్త:** ప్రభుత్వ విభాగంలో కష్టపడి పని చేసే వారికి తప్పకుండా గుర్తింపు లభిస్తుందని నాంపల్లి మండల తహాసీల్దార్ ఎం.ప్రేమ్ కుమార్ అన్నారు.స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకునిఏర్పాటు చేసిన కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ శెట్టి చేతుల మీదుగా నాంపల్లి మండల తహాసిల్దార్ ఎం.ప్రేమ్‌కుమార్ ఉత్తమ అధికారిగా ప్రశంసా పురస్కారాన్ని అందుకున్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ అధికారిగా ప్రశంసా పురస్కారాన్ని అందుకోవడం ద్వారా విధుల పట్ల మరింత భాద్యత పెంచినట్లు చెప్పారు.

## ముంపు సమస్య ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలి



కాలనీలో పర్యటించి ఎస్ఎన్‌డిపి పనులను పరిశీలిస్తున్న జడ్సీ హేమంత్‌కేశవ్ పాటిల్ తదితరులు

**వనస్థలిపురం, ఆగస్టు 16 ప్రభాతవార్త :** హస్తినాపురం డివిజన్ స్ట్రాటజిక్ నాలా డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ద్వారా చేపడుతున్న పనులను త్వరలో పూర్తి చేసే విధంగా కృషి చేస్తానని ఎల్‌బినగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్‌పాటిల్ పేర్కొన్నారు. మార్నింగ్ వాక్‌లో భాగంగా శుక్రవారం జిల్లా పరిషత్ రోడ్‌లోని పంచాయతీరాజ్ టీచర్స్ కాలనీలో పర్యటించి ఎస్ఎన్‌డిపి ద్వారా చేపడుతున్న పనులను పరిశీలించారు. భారీ వర్షాలు వస్తే వరద ముంపు సమస్య ఏర్పడుతుందని అటువంటి సమస్య ఎదురవకుండా వెంటనే పరిష్కరించాలని కాలనీవాసులు ఆయనను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు పూర్తి చేయడానికి ల్యాండ్ సమస్య ఉందని వెంటనే అట్టి సమస్యను పరిష్కరించి పనులు పూర్తి చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ అశోక్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్తీక్, అసిస్టెంట్ ఇంజనీర్ హేమునాయక్, డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా, డీసీపీ గజానంద్, జిహెచ్‌ఎంసి సిబ్బంది, నాయకులు గోపిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక శిక్షణ కోసం టాస్క్‌తో "మాట"ఒప్పందం



ఐటీమంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న దృశ్యం

**హైదరాబాద్, ఆగస్టు 16,ప్రభాతవార్త:** అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీలైన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, ప్రాంప్ట్ ఇంజనీరింగ్, సైబర్ సెక్యూరిటీ , యాప్ డెవలపింగ్ , క్లౌడ్ కంప్యూటింగ్, మొబైల్ యాప్ డెవలప్‌మెంట్‌లలో ఉచితంగా శిక్షణ ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన టాస్క్ ( తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ )తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు మనతెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (మాట) ఫౌండర్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గోపగోని తెలిపారు. ఇందుకు సంబంధించిన ఎంవోయూను తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్)తో తెలంగాణ ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఐటి సెక్రెటరీ జయేష్‌రంజన్‌తో మార్చుకున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాలో గ్రామీణ ,అర్బన్, సబర్బన్ ప్రాంతాల్లో ఉండే యువత స్కిల్స్‌ను పెంచేందుకు టెక్నాలజీ రంగంలో ఉండే వివిధ కోర్సులను వారికి నేర్పించడంతోపాటు వారి సామర్థ్యాన్ని పెంచేందుకు మాట సంస్థ కృషి చేస్తుందన్నారు. టాస్క్‌తో సమన్వయం చేసుకుంటూ తాము పనిచేస్తామని తెలిపారు. ఈఏడాది సెప్టెంబర్ 2నుంచి కామారెడ్డి జిల్లా నుంచి తాము ఈశిక్షణ ప్రారంభిస్తున్నామని తొలిదశలో వెయ్యి మంది విద్యార్థులను లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సంస్థ కోఫౌండర్ ప్రదీప్ సామల, నాగేష్ చిక్కలపాటి తదితరులు పాల్గొన్నారు.

## ఎపి అమెరికన్ అసోసియేషన్ నేషనల్ ప్రెసిడెంట్‌గా గిరీష్

**హైదరాబాద్, ఆగస్టు 16,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ అమెరికన్ అసోసియేషన్ (ఏఏఏ) నేషనల్ ప్రెసిడెంట్‌గా ఇయ్యపు గిరీష్ ఎన్నికయ్యారు. ఈమేరకు ఈసంస్థ శుక్రవారం ఒప్రకటనలో వెలువడించింది. ఏపీవాసుల కోసం మోతుపల్లి శ్రీహరి స్థాపించిన మొట్టమొదటి ఏకైక జాతీయ సంస్థ ఏపీ అమెరికన్ అసోసియేషన్ అని తెలిపింది. అమెరికాలోని పదిరాష్ట్రాల్లో దీని కార్యకలాపాలు జరుగుతున్నాయని సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. ఈసందర్భంగా గిరీష్ అయ్యపు మాట్లాడుతూ తనకు ఈఅవకాశం రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. అమెరికాలో ఉన్న ఏపీ ప్రజలకు చేస్తున్న సేలను గుర్తించి తనకు ఈపదివిని అప్పగించినందు కు ధన్యవాదాలు తెలిపారు. అమెరికాలో ఉన్న ఆంధ్రులందికీ ఒక్కతాటిపైకి తేవడం తోపాటు , మన సంస్కృతి సంప్రదాయాల ను కాపాడేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఇప్పటికే పలు ఎన్జీవోలతో కలిసి తాము ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానంతో డ్రైనేజీ లైన్ల అధునీకరణ

## -జలమండలి ఎండి కె.అశోక్‌రెడ్డి



ఉప్పల్ సర్కిల్‌లో డ్రైనేజీ లైన్లను పరిశీలిస్తున్న జలమండలి ఎండి. కె.అశోక్‌రెడ్డి, కార్పొరేటర్ ఎం.రజిత పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్,ఆగస్టు 16 ప్రభాతవార్త :** నగరంలో డ్రైనేజీ లైన్ల అధునీకరణకు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగిస్తున్నామని జలమండలి ఎండి కె.అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి విజ్ఞప్తి మేరకు శుక్రవారం ఉప్పల్ సర్కిల్ పరిధిలోని హబ్సిగూడ రాంరెడ్డినగర్ నుంచి నల్ల చెరువు వరకు భూగర్భ డ్రైనేజీ లైన్లు, ట్రంక్ లైన్లు, మురుగునీటి శుద్ధి కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జలమండలి ఎండి.కె.అశోక్‌రెడ్డి మాట్లాడుతూ నగరంలో పురాతన డ్రైనేజీ లైన్ల వల్ల ఇబ్బందులు వస్తున్నాయని, ఉన్న నిధులతోనే డ్రైనేజీ లైన్ల అధునీకరణ చేస్తున్నామని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి మురుగునీటి శుద్ధి కేంద్రాలు పనిచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రాధాన్యత క్రమంలో అన్ని ప్రాంతాల్లో పనులు చేపడుతున్నామని, సర్కిల్ పరిధిలో మొత్తం 45 కి.మీ ట్రంక్ లైన్లు ఉన్నాయని, ప్రస్తుతం 7 కి.మీ పరిధిలోనే ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. ప్రతి రోజు జలమండలికి సుమారు 70వేల వరకు ఫిర్యాదులు వస్తున్నాయని, ప్రాధాన్యత క్రమంలో అన్ని సమస్యలు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. అంతకు ముందు రామంతాపూర్ రాంరెడ్డి నగర్‌లోని మురుగునీటి శుద్ధి కేంద్రాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. పాత లైన్ల కారణంగానే సమస్యలు వస్తున్నాయని, దశల వారిగా అన్ని సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా రాంరెడ్డినగర్, లక్ష్మినారాయణ కాలనీ, చర్చికాలనీ, ఉప్పల్ రాజ్‌నగర్, సరస్వతికాలనీ తదితర ప్రాంతాల్లో డ్రైనేజీ సమస్య ప్రత్యక్షంగా పరిశీలించారు. త్వరలోనే సూపర్ సక్కర్ అనే యంత్రంతో డ్రైనేజీ లైన్లు శుభ్రం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఎం.రజితరెడ్డి పలు సమస్యలను జలమండలి ఎండి దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ కార్యక్రమంలో జలమండలి సిజిఎం ఎస్‌టిపి సుజాత, డైరెక్టర్ స్వామి, జిఎం అంబర్‌పేట ఎస్‌టిపి సుబ్రహ్మణ్యం, నల్ల చెరువు ఎస్‌టిపి వసంత కుమారి, జిఎం సంతోష్‌కుమార్, డిజిఎం రజనీకాంత్‌రెడ్డి, మేనేజర్ రవీందర్, సత్యనారాయణ, ఉప్పల్ మున్సిపల్ ఇంజనీర్ ఎల్.నాగేందర్, కాలనీ సంఘం నేతలు లుకాస్, బజారు జగన్‌గౌడ్, తెల్కల మోహన్‌రెడ్డి, లింగంపల్లి రామకృష్ణ, దేవిరెడ్డి, నాగిరెడ్డి, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

# కురుమ సోదరుల అభ్యున్నతికి అహర్నిశలు కష్టపడతాం

## - నూతన అధ్యక్షులు రమేష్ కుమార్



బండ్లగూడ జాగీర్ కురుమ సంఘం నూతన కమిటీ ప్రతినిధుల దృశ్యం

**నార్సింగి, ఆగస్టు 16 ప్రభాతవార్త :** కురుమ సోదరుల అభ్యున్నతికి అహర్నిషలు కష్టపడుతామని బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ కురుమ సంఘం నూతన అధ్యక్షులు రమేష్ కుమార్ తెలిపారు. గురువారం రాత్రి బండ్లగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం కురుమలు పెద్ద ఎత్తునా ఉన్నా, విద్యా, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాలలో చాలా వెనుకబడి ఉన్నారన్నారు. కురుమలంతా ఐక్యంగా ముందుకు సాగితేనే మనలోని ఆర్థిక అసమానతలు తొలగి పోతాయని, అన్ని రంగాలలో అవకాశాలు దక్కుతాయని తెలిపారు. ముఖ్యంగా ప్రతీ ఒక్కరూ తమ బిడ్డలను చదివించాలని, ఇంకా గొర్రెల కాపరులుగా మార్చడం మానుకోవాలని సూచించారు. డిగ్రీ వరకు చదివించిన తరువాత కులవృత్తి అయిన గొర్రెలను పెంచి, వ్యాపారం చేసుకొని జీవిస్తామంటే ప్రోత్సహించాలని, చదువుకు దూరం చేసి చిన్న తనం నుంచే గొర్రెల వృత్తిలోకి పంపవద్దని కురుమ సోదరుల కోరుకుంటున్నామన్నారు. పేద కురుమలుంటే వారి బిడ్డల చదువు కోసం మావంతు అన్ని రకాలుగా చేయూతనిస్తామని స్పష్టం చేశారు. మనం ఎంత ఐక్యంగా ఉంటే అంత లబ్ది పొందుతామని, మనలోని ఐక్యతను చూసి రాజకీయ పార్టీలు ఓట్ల కోసం మన వద్దకు వచ్చేలా మనం నడుచుకుందామన్నారు. మన జనాభా దామాషా ప్రకారం మనకు దక్కాల్సిన అన్ని రకాల బెనిఫిట్లను సాధించుకుందామన్నారు. నూతన కమిటీ ఉపాధ్యక్షులుగా నరేష్, విజయ్, రమేష్, మల్లేష్‌లు ప్రధాన కార్యదర్శిగా లక్ష్మణ్, సంయుక్త కార్యదర్శిగా సత్యనారాయణ, సమాచార కార్యదర్శిగా బాబురావ్, కార్య నిర్వాహక కార్యదర్శిగా జగదీశ్వర్, కోశాధికారిగా విఠలయ్య, కార్యదర్శిగా సాయికాంత్, సతీష్, కృష్ణయ్య, నగేష్, రమేష్, సలహాదారులగా సత్యనారాయణ, శ్రీశైలం,ఆంజనేయులు, సభ్యులుగా నర్సింలుకృష్ణ,బాలకృష్ణ,అనిల్ నియమితులయ్యారు.

## బెల్ట్‌షాప్ నిర్వహిస్తున్న ఇళ్లపై పోలీసుల దాడి..

**సంజీవరెడ్డి నగర్, ఆగస్ట్16, ప్రభాతవార్త**

బోరబండ బంజారానగర్‌లో ఓ మహిళ బెల్ట్‌షాప్ నిర్వహిస్తోందని పోలీసులు రైడ్స్ చేశారు. సెక్టార్ ఎస్సై ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టినట్లు తెలుస్తోంది. ఇంటికి వచ్చి గేట్లు తన్నుతూ డబ్బుల ఇవ్వాలని బెదిరించారని సదరు మహిళ ఆరోపించారు. శుక్రవారం ఉదయం కూడా సదరు ఎస్సై ఇంటికి వచ్చి ఇబ్బంది పెట్టారని ఓ విడియో విడుదల చేశారు. దీనిపై స్పందించిన ఏసీపీ డబ్బులు అడిగింది వాస్తవం కాదని బెల్ట్‌షాప్ నిర్వహించినందుకు పోలీసులు వెళ్లినందుకు ఈ విధంగా ఆరోపణలు చేస్తున్నట్లు తెలిపారు.

## ఇరానీ గ్యాంగ్‌కు చెందిన నకిలీ పోలీస్ అరెస్ట్

**హైదరాబాద్, ఆగస్టు16, ప్రభాతవార్త:** నకిలీ పోలీసుగా చలామణీ అయ్యి డబ్బులు వసూలు చేసే అంతర్రాష్ట్ర ఇరానీ గ్యాంగ్ ముఠా సభ్యుడిని సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు శుక్రవారం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. టాస్క్‌ఫోర్స్ డిప్యూటీ కమీషనర్ వై.వి.ఎస్ సుధీంద్ర వివరాల ప్రకారం, కర్ణాటకకు చెందిన జాఫర్ ఆలీ అలియాస్ లంబూ(36) బీదర్‌లోని ఇరానీ గల్లీకి చెందిన దొంగల ముఠా ఇరానీ గ్యాంగ్‌లో ప్రధాన సభ్యుడు. అతడు నకిలీ పోలీసు అధికారిగా చలామణీ అవుతూ హైదరాబాద్, కర్ణాటకల్లోని పలువురు వ్యాపారుల నుంచి ఎన్నో ఘటనల్లో డబ్బు కాజేసి పరారయిన దాఖలాలు ఉన్నాయి. ఈ మేరకు అతడిపై బీదర్, బెంగుళూర్‌లతో పాటు హైదరాబాద్‌లోని బేగం బజార్, సుల్తాన్ బజార్, అఫ్జల్‌గంజ్, కుల్సుంపురా, లంగర్‌హౌస్ ప్రాంతాల్లో వరుస కేసులు నమోదయ్యాయి. అతడు టార్గెట్ చేసిన వ్యాపారుల వద్దకు పోలీస్ ఆఫీసర్ నంటూ వెళ్ళి, నకిలీ ఐడీ కార్డ్ చూపించి రొటీన్ చెకప్ పేరుతో తనిఖీలు చేస్తాడు. వారి వద్ద నగదు దొరికితే, అవి అసలువా, నకిలీవా పరిశీలించే నెపంతో వ్యాపారుల దృష్టి మరలించి కొన్ని డబ్బు కట్టలను రహస్యంగా తస్కరించి అక్కడనుంచి జారుకుంటాడు. ఈ విధంగా సూడో పోలీస్ ఆఫీసర్‌నంటూ నగరంలో వరుస చోరీలకు పాల్పడ్డాడు జాఫర్ ఆలీ. ఈ క్రమంలో అతడి కోసం మఫ్టీలో గాలింపు చర్యలు చేపట్టిన టాస్క్ ఫోర్స్ బృందాలు, బేగం బజార్‌లో ఒక వ్యాపారి వద్ద సామాన్యులుగా మాటువేయగా, నిందితుడు సదరు వ్యాపారి వద్దకు సోదాలకై వచ్చి రెడ్ హ్యాండెడ్‌గా పోలీసులకు చిక్కాడు. అతడి నుంచి రూ.95వేలు నగదు, కర్ణాటక పోలీసుల నకిలీ ఐడీ కార్డు, ఒక బ్యాగ్గు, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## పాతబస్తీలో వాహనంపై కత్తితో తిరుగుతున్న యువకుడు అరెస్ట్

**చార్మినార్,ఆగష్టు 16 ప్రభాతవార్త :** నిబంధనలకు విరుద్దంగా పాతబస్తీలో ద్విచక్ర వాహనంపై కత్తితో తిరుగుతు న్న ఓ యువకుడిని కామటిపుర పోలీ సులుగురువారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.కామాటిపుర పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కమల్ కుమార్ కథనం ప్రకారం.......పురానాపూల్ పార్ధివాడకు చెందినఅభిషేక్ (21) ఫ్యాక్టరీలో హెల్పర్‌గా పని చేస్తున్నాడు. కాగా నిబంధనలకు విరుద్దంగా అభిషేక్ ద్విచక్ర వాహనంపై ప్రయాణించే సమ యంలో కత్తి కట్టుకుని తిరుగుతు న్నాడు.బుధవారం రాత్రి పోలీసులు తనిఖీలు చేస్తుండగా పోలీసులకు అభిషేక్ పట్టుబడ్డాడు.అభిషేక్ వద్ద నుంచి కత్తి స్వాధీనం చేసుకుని గురు వారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిం చారు.ఈ కేసును కామాటిపుర పోలీ సులు అన్న కోణాలు నుంచి దర్యాప్తు చేస్తున్నారు.

## విజయపురికాలనీలో కళాకారుల ఆటపాటలతో సాగిన అమ్మవారి ఊరేగింపు

**ఎల్.బి.నగర్, ఆగస్టు 16 ప్రభాతవార్త:** కొత్తపేటలోని విజయపురికాలనీలో బోనాల ఉత్సవాల కార్యక్రమం కమిటీ చైర్మన్ పున్న గణేష్‌నేత ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.తెలంగాణ ఆషాడం, శ్రావణ మాసంలో నిర్వహించే బోనాల పండగ సందర్భంగా విజయపురికాలనీలోని పోచమ్మ, ఏల్లమ్మ, మైసమ్మ అమ్మవార్ల (మూడు గుళ్ళు)గుడి వద్ద ఉత్సవ కమిటీ అధ్వర్యంలో గంగపూజ, పుట్ట బంగారం తెచ్చుట, శ్రీరేణుక ఎల్లమ్మ కల్యాణ మహోత్సవం, అమ్మవార్లకు బోనాల సమర్పణ కార్యక్రమం వందలాది భక్తుల కోరాహార మధ్య ఘనంగా నిర్వహించారు. శ్రీమైసమ్మ అమ్మవారి ఫలహార బండి ఊరేగింపు కార్యక్రమం కర్ణాటక నుంచి వచ్చిన కళాకారుల భక్తి ఆటపాటల మధ్య ఉత్సాహంగా శ్రీఖిల్లామైసమ్మ అమ్మవారి దేవాలయం వరకు ఊరేగింపు కొనసాగింది. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యుడు దేప భాస్కర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ దేప సురేఖభాస్కర్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బండి మధు, గట్ల రవీంద్ర, రమేష్‌నేత, రాళ్లబండి హనుమంతరావు, ఆనంద్, ఏవి.రావు, కటకం సుభాష్, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

## మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ను ఎమ్మెల్యే సబిత పరామర్శ

**ఎల్.బి.నగర్, ఆగస్టు 16 ప్రభాతవార్త:** అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాష్ట్ర గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ అయాచితం శ్రీధర్‌ను మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే పటోళ్ల సబితాఇంద్రారెడ్డి బుధవారం ఆర్కేపురంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీధర్ ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిఆర్ఎస్ ప్రధానకార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, రామ్ నర్సింహగౌడ్, గొడుగు శ్రీనివాస్, సాజిద్, మహేందర్‌రెడ్డి, కొండ్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వక్కలంకకు సేవ పురస్కారం

**ఎల్.బి.నగర్, ఆగస్టు 16 ప్రభాతవార్త:** బ్రాహ్మణులకు ఉత్తమ సేవలు అందిస్తున్నందుకు వక్కలంక శ్రీనివాసరావుకు సేవ పురస్కారాన్ని అందించారు. తెలంగాణ బ్రాహ్మణసేవా సంఘ సమాఖ్య కార్యవర్గ సమావేశం దిల్షుఖ్‌నగర్ గడ్డిన్నవరం శ్రీవీరవేంకట సత్యనారాయణస్వామి దేవాలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు మోతుకూరి రామేశ్వరరావు, గౌరవసలహాదారులు బొరుబట్ల హనుమంతాచారీ, ప్రధానకార్యదర్శి గాడిచేర్ల నాగేశ్వరసిదాంతి, కోశాధికారి సముద్రాల విజయసారధి, రాష్ట్ర మహిళా అధ్యక్షులు దేవులపల్లి వాణి, క్రమశిక్షణా కమిటీ చైర్మన్ నిమిలికొండ కిరణ్ చేతుల మీదుగా సేవా పురస్కారాన్ని శ్రీనివాసరావు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మునిపల్లె శ్రీనివాస్, మహిళా అధ్యక్షులు పూరండ్ల కల్పవల్లి, వంశీ, శశీధర్, లోక వాణిశ్రీ, జయతులసి, అనిల్, భాస్కరమూర్తి, రఘునందన్, విజయలక్ష్మిజయప్రకాష్, స్వరూప్‌రాజ్ పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి:సుజాత

**ఎల్.బి.నగర్, ఆగస్టు 16 ప్రభాతవార్త:** ఆరోగ్యం పట్ల ప్రతిఒక్కరు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఉపకమిషనర్ సుజాత సూచించారు. హుడా కాంప్లెక్స్ కోదండరామ దేవాలయంలో హుడాకాంప్లెక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అనుదీప్ సహకారంతో తెలంగాణ ప్రభుత్వ సహకారంతో నడుస్తున్న ఎంఎన్‌జే రీజినల్ క్యాన్సర్ హాస్పటల్ సిబ్బందితో మొబైల్‌బస్సు ద్వారా వివిధ రకాల క్యాన్సర్‌కు సంబంధించిన పరీక్షలను మొబైల్‌బస్సు ద్వారా డాక్టర్లతో ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. హుడాకాంప్లెక్స్ పార్కులో 30 మొక్కలు నాటారు. స్వయం ఉపాధిలో భాగంగా పేదమహిళలకు కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్‌క్లబ్ గవర్నర్లు కోటేశ్వరరావు, లయన్స్‌క్లబ్ హెల్త్ క్యాంప్ చైర్మన్ డాక్టర్ బి.విజయరంగ, సిహెచ్.ప్రకాష్‌రావు, యాదయ్యగౌడ్, భరత్, చైతన్యపురి కాంగ్రెస్ అధ్యక్షులు బండ సురేందర్‌రెడ్డి, కర్ణ శ్రీనివాస్, పద్మావతి, కంభం నరేష్, కందుకూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మార్కెట్‌లలో రెచ్చిపోతున్న దళారులు

**-తూకాల్లో మోసం-తొండి లెక్కలతో దోపిడీ**

**-మోసపోతున్న రైతులు, చిరువ్యాపారులు**

**-పట్టించుకోని మార్కెట్ కమిటీ, అధికారులు**



**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త;** కమీషన్ ఏజెంట్లు తొండి లెక్కలు...తూకాల్లో మోసాలు ఇలా ఆరుగాలం కష్టపడి పండించే రైతన్నను నోట వ్యాపారులు మట్టికొడుతున్నారు. శ్రమనోర్చి చేతికొచ్చిన పంటను విక్రయించేందుకు మార్కెట్‌కు తీసుకొస్తే వ్యాపారుల చేతుల్లో మోసాలకు బలైపోతున్నారు. ఓవైపు పంటకు కనీసమద్దతు ధర లభించకపోగా, తొండి లెక్కలతో నిలువుదోపిడీ చేస్తున్న వ్యాపారుల చర్యలను జీర్ణించుకోలేకపోతున్నారు రైతులు. వీరి ఆగడాలకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు మాత్రం తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించిన తమకేమీపట్టనట్లుగా ఉంటున్నారు. ఇటీవల కాలంలో బోయిన్‌పల్లి కూరగాయల మార్కెట్‌యార్డులో తూకాల్లో మోసాలకు పాల్పడుతున్న విషయాన్ని తూనికలు కొలతల అధికారులు దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు. అయినా వారిలో మార్పురావటం లేదు. కేవలం బోయిన్‌పల్లి మార్కెట్‌లోనే కాదు నగరంలోని కూరగాయలు,పండ్లు, పూల మార్కెట్లలో ఇదే పరిస్థితి నెలకొంది.

గ్రేటర్ పరిధిలో పెద్ద మార్కెట్లుగా పేరుగాంచిన బోయిన్ పల్లి, గుడిమల్కాపూర్, మలక్‌పేట్, మార్కెట్‌లలో కూడా దళారుల రాజ్యంగా మారింది. నగరంలో ఉన్న వాటిలో ఇవే పెద్దవి కావటంతో నగర శివారు ప్రాంతాలు, వివిధ జిల్లాల నుంచి రైతులు తరచూ ఇక్కడికి వచ్చి తాము పండించిన కూరగాయాలు, పండ్లు వ్యాపారులకు విక్రయిస్తుంటారు. తర్వాత ఈ వ్యాపారులు సిటీలో ఉన్న చిరువ్యాపారులకు హోల్‌సేల్‌గా అమ్ముతుంటారు. ఈ విక్రయాలు మొత్తం వేలం పాట ద్వారా జరుగుతుంటాయి. ఇదే క్రమంలో దళారుల చేతిలో చిరువ్యాపారులు మోస పోతున్నారు. చిరువ్యాపారులు, ఫుట్‌పాత్ వ్యాపారులకు మాయ మాటలు చెప్పి, నాణ్యత లేని ఉత్పత్తిని వారికి అంటగడుతున్నారు. వేలం పాట సమయంలో నాణ్యతమైన ఉత్పత్తి ఉన్న డబ్బాలను పైన పెట్టి, నాణ్యతలేని ఉత్పత్తి డబ్బాలను క్రింద పెట్టి అమ్ముతున్నారు. నాణ్యతగల బాక్స్‌లోనుంచి ఉత్పత్తిని చిరువ్యాపారులకు చూపించి నెం1 మాల్, అని గోల్‌మాల్ చేసి చిరువ్యాపారుల చెవిలో పువ్వులు పెడుతున్నారు. దీనిపై మరల ఆ చిరువ్యాపారులు మార్కెట్‌కు వచ్చి, దళారులను ప్రశ్నిస్తే, మాల్ ఇక్కడున్నప్పుడే చూసుకొవాలని ఉచిత సలహాలు ఇస్తూ, వారిని కించరిచేవిధంగా మాట్లాడుతున్నారు. దళారుల అంటగట్టిన మాల్ అమ్ముడుపోకపోవడంతో ఆ చిరువ్యాపారులు నానా తంటలు పడుతున్నారు.తమ ఆవేదన చెప్పుకోవడానికి మార్కెట్ కమిటి ఆఫీసును సంప్రదించినా, మాగోడు వినే వారు లేరని రైతులు తెలుపుతున్నారు. అధికారులు,దళారులు ఒకటేనని, మార్కెట్ అధికారులకు నెలవారిగా దళారుల నుంచి కమిషన్లు వెళ్తున్నాయని నగరశివారు ప్రాంతానికి చెందిన ఓ రైతు ఆరోపించాడు.

**అంతా వారి అనుచరులే ..**

మార్కెట్లలో ఈదళారీ దందా నడిపేవారిలో ఎక్కువగా ప్రజాప్రతినిధుల అనుచరులే ఉన్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉదయం మార్కెట్లలో దందాచేసుకొని ఆతర్వాత ప్రజాప్రతినిధుల వెంట అధికారపార్టీలో తిరుగుతున్నారని చాలా కాలంగా మార్కెట్‌కు వచ్చే రైతులు అంటున్నారు. ఈ కమీషన్ ఏజెంట్లు తెలివిగా ఏపార్టీ అధికారంలో ఉంటే వారి సాయంతో ముందుకు వెలుతున్నారని తెలుపుతున్నారు. ప్రజాప్రతినిధులకు, అధికారులకు కమీషన్లు నెలవారిగా అందుతున్నందువల్లే నిత్యం తనిఖీలు నిర్వహించాల్సిన అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రభుత్వాలు ఎన్ని మారినా, ఎన్ని సంస్కరణలు తీసుకొచ్చిన ఈదళారీ వ్యవస్థ మాత్రం అరికట్టలేకపోతున్నారని రైతులు వాపోతున్నారు.

# బాచుపల్లిలో హైడ్రా దూకుడు..

**-ఎర్రకుంటలో ఎఫ్‌టిఎల్ కట్టిన అక్రమ నిర్మాణాలు కూల్చివేత..**

**-ఉలిక్కిపడ్డ బిల్డర్స్..**



బాచుపల్లి ఎర్రకుంటలో కట్టిన భవంతులను కూల్చివేస్తున్న హైడ్రా అధికారులు

**నిజాంపేట్, ఆగస్ట్ 16, ప్రభాతవార్త** బాచుపల్లిలో హైడ్రా అధికారులు కొరడా జులిపించారు. బాచుపల్లి ఎర్రకుంటలో వెలసిన అక్రమ నిర్మాణాలను పూర్తి స్థాయిలో నేలమట్టం చేశారు. నిజాంపేట్ కార్పొరేషన్‌లోని ఎర్రకుంటలో గల అక్రమ నిర్మాణాలను బుధవారం పరిశీలించిన హైడ్రా కమీషనర్ రంగనాథ్ కొద్ది గంటల వ్యవధిలోనే యాక్షన్ రంగంలోకి దిగడం పలువురిని ఆశ్చర్యపరిచింది. గురువారం అర్ధరాత్రి వరకే ఎర్రకుంట పరిసర ప్రాంతాలనడు చుట్టేసిన హైడ్రా టీం అక్కడి ప్రదేశాన్ని పూర్తిగా తమ అధీనంలోకి తీసుకున్నారు. తెల్లవారుజామున ఎర్రకుంట కబ్జా బిల్డింగ్స్‌ను గుర్తించి వాటిని భారీ ప్రొక్లెయిన్‌లతో కూల్చివేశారు. సుమారు రెండు వేల చదరపు గజాలు విస్తీర్ణంలో గల మూడు భవంతులను నేలమట్టం చేయడం స్థానికంగా ప్రకంపణలు సృష్టించింది. తెల్లవారుజామున మొదలైన కూల్చివేతల పర్వం సాయంత్రం వరకూ కొనసాగింది. కూల్చివేతల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా హైడ్రా అధికారులు భారీ పోలీస్ బందోబస్తు పెట్టి మరీ భారీ భవంతులను నేలమట్టం చేశారు. ఈ హైడ్రా కూల్చివేతల ఘటనతో ఒక్కసారిగా స్థానిక బిల్డర్స్ ఉలిక్కిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎన్నడూ ఇలాంటి కూల్చివేతలు లేవని కాంగ్రెస్ సర్కార్‌లో ఇలాంటి భారీ స్థాయిలో కూల్చివేతలు ఉండడం చూసి అవాక్కయ్యారు.

## గాజుల అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మవారు



**బేగంపేట ఆగస్టు 16,ప్రభాతవార్త** శ్రావణ మాసం లో శుక్రవారం వరలక్ష్మి వ్రతం రోజున సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారు గాజుల అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా ఆలయాన్ని మొత్తం వివిధ రకాలైన రంగు రంగుల గాజులతో అందంగా అలంకరించారు. ఉదయం నుంచి అమ్మ వారిని దర్శించుకునేందుకు భక్తులు ఆలయానికి పోటెత్తారు. ఆషాడబోనాల సందర్భంగా అమ్మ వారి ఆలయంలో నిర్వహించిన రంగం (భవిష్యవాణి) కార్యక్రమంలో జోగిని అవివాహిత స్వర్ణలత అమ్మ వారికి ఐదు వారాల పాటు పప్పు బెల్లాలతో సాక సమర్పించాలంటూ కోరారు. దీంతో రెండవ వారం రోజు కూడా పెద్ద సంఖ్యలో భక్తులు సాక తో ఆలయానికి తరలి వచ్చి అమ్మ వారికి సమర్పించారు. శుక్రవారం వరలక్ష్మి వ్రతం కూడా రావడంతో మహిళలు పెద్ద ఎత్తున ఆలయానికి తరలి వచ్చి వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కార్యనిర్వహణాధికారి గుత్తా మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో పటిష్టమైన ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. శుక్రవారం రోజు కావడంతో అమ్మ వారి దర్శనానికి ఉదయం నుంచి రాత్రి వరకు భక్తుల రద్దీ కొనసాగింది.

## దోమల నివారణకు కాలనీలవారీగా షెడ్యూల్ తయారు చేయాలి

**-అధికారులకు జిహెచ్ఎంసి కమిషనర్ అమ్రపాలి ఆదేశం**

**హైదరాబాద్, ఆగస్టు 16,ప్రభాతవార్త:** దోమలనివారణకు చేపట్టే ఆంటీలార్వా అపరేషన్ ,ఫాగింగ్ చర్యలపై కాలనీ వారీగా షెడ్యూల్డ్ తయారు చేయాలని కమిషనర్ అమ్రపాలి కాట అధికారులను ఆదేశించారు. ఈమేరకు శుక్రవారం అడిషనల్, జోనల్ కమిషనర్‌లతో ఆమె టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దోమల నివారణ చర్యలపై షెడ్యూల్ తయారు చేసి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని తెలిపారు. షెడ్యూల్ ప్రకారం నెలకు నాలుగు లేదా ఐదుసార్లు కాలనీల్లో దోమల నివారణ చర్యలుతీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. షెడ్యూల్డ్ ప్రకారం ఆంటీలార్వా ఆపరేషన్, ఫాగింగ్ చర్యలు ఎప్పుడు చేస్తారు అనేది తేదీల వారీగా కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులకు తెలియజేయాలని సూచించారు. కుక్కల ఫీడింగ్ కోసం ఆసక్తి ఉన్న ఎన్జీవోలు సిఎస్ఆర్ పద్ధతిలో చేపట్టేందుకు ముందుకు వచ్చిన పక్షంలో వారితో ప్రయోగాత్మకంగా కొన్ని సర్కిళ్లలో చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## సాహిత్య విలువలకు నెలవు భారతీయ కళలు

**- రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్**



సంజన, హైమవతిల కూచిపూడి నృత్యప్రదర్శనల్లో దృశ్యం

**నాంపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త :** భారతీయ కళలన్నీ సాహిత్య విలువలకు పెట్టింది పేరని, పొరుగు దేశాలలో అనుచిత్యం అశాంతి, అభద్రతలు చీకటిలా అలముకున్నా మనదేశంలో అలాంటి విపత్తులు సంభవించే అవకాశాలు ఏమాత్రం లేవని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్ అన్నారు. తెలుగుజాతి నృత్యమైన కూచిపూడి నాట్యంలో లాస్యం భావం నర్తనం సమపాళ్లల్లో ఉంటాయని, న్యాయశాస్త్రం సత్య ధర్మలపై ఖ నాట్యం వలెనే ఆధారపడి ఉంటుందని జస్టిస్ అభివర్ణించారు. నృత్యకిన్నెర సంస్థ ఆధ్వర్యంలో నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో ఆధునిక భరతముని పోణంగి శ్రీరామ అప్పారావు శతజయంతి ముగింపు సందర్భంగా ప్రముఖ నాట్యగురువు డా. శోభానాయుడు శిష్యులు; హైమవతి, ఉషాగాయత్రి శిష్యులు ఓలేటి హైమవతి, సిరిపురపు సంజనల కూచిపూడి నృత్యప్రదర్శనలు నయనమనోహరంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జస్టిస్ లక్ష్మణ్ నర్తకీమణులకు శుభాభినందనలు తెలిపి ఉన్నత విద్యతోపాటు కళల అభ్యాసం, కనీసం ఆరాధన ఎంతో అవసరమన్నారు. అధ్యక్షోపన్యాసంలో డా. ఓలేటి పార్వతీశం భరతముని నాట్యశాస్త్రంను శ్రీరామ అప్పారావు తనదైన శైలిలో సులభమైన రీతిలో అందించిన అభినవ భరతముని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో నాట్యగురువులు అరుణబిక్షు యశోద ఠాగూర్, డా. ఉషాగాయత్రి, కిన్నెర రఘురామ్ తదితరులు పాల్గొన్నారు. చివరిగా కూచిపూడి నాట్యకళాకారులు సంజన, హైమవతిలను జస్టిస్ లక్ష్మణ్ తదితర అతిథుల చేతులమీదుగా ఘనంగా సన్మానించారు.

## టిటిడిలో శ్రీవారికి ఘనంగా పవిత్రోత్సవాలు



శ్రీవారికి పవిత్రోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వేద పండితులు

**సైఫాబాద్, ఆగస్టు 16 ప్రభాతవార్త:** లిబర్టి వద్దగల టిటిడి శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో పవిత్రోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ నెల 14న అంకురార్పణతో ప్రారంభమైన పవిత్రోత్సవాలు ఈ నెల 17న పూర్ణాహుతితో ముగియనున్నాయి. ఏడాదిలో అనుకోకుండా జరిగిన తప్పుల నుంచి విముక్తి కోసం ప్రతి ఏడాది ఈ పవిత్రోత్సవాలను శ్రీవారికి నిర్వహించడం అనవాయితీగా కొనసాగుతున్నది. హోమాలు, అభిషేకాలను స్వామికి నిర్వహించి ప్రత్యేకంగా పూజలను శుక్రవారం నిర్వహించారు. శనివారం పూర్ణాహుతితో ఈ పవిత్రోత్సవం ముగియనున్నది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీవారికి పూజలు నిర్వహించారు.

## మాదక ద్రవ్యాల అలవాట్లకు దూరంగా ఉండాలి

**: రాష్ట్ర యాంటి నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య**




చార్మినార్,ఆగస్టు 16 ప్రభాతవార్త : సమాజంలోని యువత,విద్యార్థులు మాదక ద్రవ్యాల అలవాట్లకు చాలా దూరంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర యాంటి నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య పిలుపు నిచ్చారు. హైదరాబాద్ పాతబస్తీ కిల్వత్‌లోని ఉర్దూ మస్కాన్‌లో శుక్రవారం కాన్ఫడ్‌రేషన్ ఆఫ్ మైనార్టీ సంస్థల (కోమీ) ఆధ్వర్యంలో డ్రగ్స్‌పై అవేర్‌నెన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర యాంటి నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు అలవాటు పడి యువత విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని తెలిపారు. మాదక ద్రవ్యాలు విక్రయించే వారికి ఏడు సంవత్సరాల జైలు శిక్ష పడుతుందని, విద్యా సంస్థలకు వంద మీటర్ల దూరంలో ఎటువంటి పాన్ షాపులుఉండ కూడదని నిబంధనలు ఉన్నాయని, ఎవరైనా డ్రగ్స్ విక్రయిస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆయన తెలియజేశారు. బాల్యం నుంచే పిల్లలకు తల్లి దండ్రులు మంచి అలవాట్లు నేర్పాలని, ఆయన తెలిపారు. కాగా సమావేశంలో డ్రగ్స్ అవేర్‌నెస్‌కు సంబంధించిన బ్రోచర్‌ను సందీప్ శాండిల్య విడుదల చేశారు.

# శ్రావణ మాసం ఎఫెక్ట్.. కొండెక్కిన పూల ధరలు

**-వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకుని కిటకిటలాడిన పూల మార్కెట్లు**





**హైదరాబాద్,ఆగస్టు 16 ప్రభాతవార్త** శ్రావణ మాసం వచ్చిందంటే ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంటుంది. ప్రతి ఇంట్లో పూజలు, నోములు, వ్రతాలు శుభకార్యాలతో మార్మోగాయి. ఈ శ్రావణంలో ప్రతిరోజు పూజా కార్యక్రమాలతో పాటు పలు శుభకార్యాలు.. వివాహ ముహూర్తాలు, గృహప్రవేశాలు, నిశ్చితార్థాలు, నూతన వ్యాపార ప్రారంభోత్సవం.. శ్రావణమాసంలో లేదా కార్తీక మాసంలో ఎన్నో శుభకార్యాలు జరుగుతాయి. పువ్వుల ధరలు ఆదే స్థాయిలో పెరిగాయి కాబట్టి ఎక్కువ పూల పరిమళాలు వెదజల్లే ఇల్లు ధనవంతుడిలా ఉంటుంది. శ్రావణ మాసంలో వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకుని శుక్రవారం నగరంలోని పూల మార్కెట్లు కిటకిటలాడాయి. నగరవాసులు తెల్లవారుజాము నుంచే పూల కోసం మార్కెట్లకు పోటెత్తారు. బంతి, చామంతి, కనకాంబర, తారమపూలకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. ఒక జత రూ.30కి లభించే కమలాలు నేడు దాదాపు రూ.100కి చేరాయి. గత నెల మల్లెలు కిలో రూ.550 ఉండగా ప్రస్తుతం రూ.1500 పలుకుతోంది. తెల్లచామంతి రూ.200 నుంచి రూ.450, కనకాంబరం 50 గ్రాములకు రూ.50 నుంచి రూ.200, పసుపు చామంతి రూ. 200 నుంచి రూ.400, కలువ రూ. 150 నుంచి రూ. 500, జాజులు 300 గ్రాములకు రూ.400లు పలుకుతుండటంతో శ్రావణమాసం కావడంతో ప్రజలకు తిప్పలు తప్పడంలేదు. మరోవైపు అమ్మవారికి పూలమాలలకు గిరాకీ ఎక్కువైంది. పూజలో ఉపయోగించే దండలను మరింత అందంగా తీర్చిదిద్ది మార్కెట్‌లో అందుబాటులో ఉంచారు. అరటి కొమ్మలు, తమలపాకులు, అలంకరణకు ఉపయోగించే అన్ని రకాల పూలను కొనుగోలు చేసేందుకు నగర ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. అయితే సామాన్య ప్రజలు ఏ పువ్వుల ధరలు చూసిన అమ్మో.. అనే పరిస్థితి ఏర్పడింది.

## మంచినీటి సమస్య పరిష్కారానికి ఉన్నతాధికారుల పర్యటన



సమస్యలు తెలుసుకుంటున్న వాటర్ బోర్డు డైరక్టర్ దానకిశోర్, జీహెచ్ఎంసీ జోనల్ కమీషనర్ అనురాగ్ జయంతి

**పంజగుట్ట, ఆగస్టు 16 (ప్రభాతవార్త):** జూబ్లీహిల్స్ డివిజన్ ఇందిరానగర్ రోడ్డునంబర్14 నుండి ఎల్వీ ప్రసాద్ వరకు మంచినీరు పైప్ నిర్మాణం కోసం గతంలోనే 55 లక్షల రూపాయలు మంజూరయ్యాయి. కానీ ఇంతవరకు నిర్మాణ పనులు మొదలు పెట్టకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. ఈ విషయమై జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ ఉనననతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో శుక్రవారం వాటర్‌వర్క్స్ మేనేజింగ్ డైరక్టర్ దార కిశోర్, జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ జోనల్ కమీషనర్ అనురాగ్ జయంతిలు తమ సిబ్బందితో కలసి ఈ ప్రాంతాలను పరిశీలించారు. వాటర్ అండ్ సీవరేజ్ అధికారులు స్థానికులను అడిగి ఇక్కడ ఎదురవుతున్న ఇబన్బందులను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ నిర్మాణ పనులు జరిగితే ఇందిరానగర్ వాసులకు ఎంతో మేలు జరుగుతుందని, అంతేకాకుండా రాత్రి సమయాలలో నీటిని సరఫరా చేయాల్సిన అవసరం ఉండదని, ఉదయం పూటనే ఇందిరానగర్ వాసులకు పూర్తిగా మంచినీటి సరఫరా అవుతుందని తెలిపారు. అదే విధంగా ఫిలింనగర్‌లో సైతం ఎదుర్కొంటున్న మంచినీరు, సీవరేజ్ సమస్యలను ఉనననతాధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే అధికారులు స్పందించి సమస్యను వెంటనే పరిష్కరించి నిర్మాణ పనులను ప్రారంభిస్తామని తెలిపారు. అంతేకాకుండా జూబ్లీహిల్స్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో భారీ వర్షాలకు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా స్థానికులను అడిగి అధికారులు తెలుసుకున్నారు. ముఖ్యంగా భారీ వర్షం కురిసినపుడు డ్రైనేజి నీరు రోడ్లమీదకు వస్తుందని స్థానికులు ఫిర్యాదు చేశారు.

డ్రైనేజీల పూడికలు తీయించే విధంగా చర్యలు తీసుకుంటామని, లోతట్టు ప్రాంతాల్లో సమస్యలు తలెత్తినపుడు సిబ్బంది వెంటనే సహాయక చర్యలు తీసుకుంటారని అధికారులు వివరించారు.

# నగరంలో భారీ వర్షం

**-రెడ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణశాఖ**





**హైదరాబాద్, ఆగస్టు 16 ప్రభాతవార్త** నగరాన్ని భారీ వర్షం ముంచెత్తింది. రోడ్లు నీటితో నిండిపోయాయి. కొన్ని చోట్ల డ్రైనేజీలు పొంగి రోడ్డు మీదకు మురుగు నీరు వచ్చింది. దీంతో వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. సెలవురోజు కావడంతో సాయంత్రం ఇంటి నుంచి బయటికొచ్చిన నగరవాసులు తడిసి ముద్దయ్యారు. మధ్యాహ్నం వరకు ఎండతో ఉక్కపోత ఉండగా..సాయంత్రానికి ఒక్కసారిగా చల్లబడింది. ఆ తర్వాత మేఘాలు కమ్మేయడంతో వాన దంచికొట్టింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిలింనగర్, మాదాపూర్, హైటెక్‌సిటీ, గచ్చిబౌలి, కొండాపూర్, కూకట్‌పల్లి, యూసుఫ్‌గూడ, బోరబండ,కుత్బుల్లాపూర్, సుచిత్ర, కొంపల్లి, సూరారం, జీడిమెట్ల, బహదూర్‌పల్లి, గండి మైసమ్మ, గాజులరామరం, ఖైరతాబాద్, లక్డీకాపూల్, అల్వాల్, సికింద్రాబాద్, మెండా మార్కెట్, బన్సీలాల్‌పేట్, రాంగోపాల్‌పేట్, బేగంపేట, సీతాఫల్‌మండి, మారేడ్‌పల్లి, అడ్డగుట్ట, బోయిన్‌పల్లి, ఈసిఐఎల్, కుషాయిగూడ, చర్లపల్లి, బోడుప్పల్, నాచారం, తార్నాక, ఓయూ, ఆర్టీసిక్రాస్‌రోడ్డు, చిక్కడపల్లి, అంబర్‌పేట, హిమాయత్‌నగర్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. పలు కాలనీలు వర్షానికి జలమయమయ్యాయి. రోడ్లపై నీరు చేరడంతో వాహనదారులు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ మేరకు నగరవాసులకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. నగరవాసులు వర్షాలు పడుతున్న సమయంలో అత్యవసరం అయితేనే బయటకు రావొద్దని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 040-21111111 కు ఫోన్ చేయాలని జిహెచ్ఎంసి అధికారులు సూచించారు.

**పలు చోట్ల ట్రాఫిక్ జామ్..**

వర్షం కారణంగా నగరవ్యాప్తంగా ట్రాఫికన సమస్య నెలకొంది. లక్డీకాపూల్, ఖైరతాబాద్, అమీర్‌పేట్, ఖాజాగూడ, మల్కంచెరువు, బయోడైవర్సిటీ, ఐకియా,గచ్చిమౌలిలోని ప్రధాన రహదారులపై వాహనాలు బారులు తీరాయి. కవాడిగూడ-ముషీరాబాద్, మెట్టుగూడ-హబ్సిగూడ, ఉప్పల్-మేడిపల్లి ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ సమస్యతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

## మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కెటిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



**హైదరాబాద్, ఆగస్టు16, ప్రభాతవార్త:** మహిళల ఉచిత బస్ ప్రయాణంపై కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా అంబర్‌పేటలో మహిళలు ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఖైరతాబాద్ మహిళా అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ ఆధ్వర్యంలో అంబర్‌పేట శ్రీరమణ చౌరాస్తాలో నిరసించిన మహిళలు, దిష్టిబొమ్మను కాల్చారు. ఈ సందర్భంగా శంభుల ఉషశ్రీ మాట్లాడుతూ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మహిళల ఉచిత బస్ ప్రయాణంపై అవమానకరంగా మాట్లాడారన్నారు. బస్‌లలో బ్రేక్ డ్యాన్సులు, రికార్డింగ్ డ్యాన్సులు చేయండంటూ అవహేళన చేశారని మండిపడ్డారు. తెలంగాణ మహిళలను కించపరుస్తూ మాట్లాడి వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారన్నారు. కేటీఆర్ వైఖరిని నిరసిస్తూ అన్ని మండలాల్లోనూ, నియోజకవర్గాల్లోనూ, జిల్లా కేంద్రాల్లోనూ ఆయన దిష్టిబొమ్మలు దగ్ధం చేసి నిరసన తెలిపామ న్నారు. కేట్ీఆర్‌పై చర్యలు తీసుకోవాలని, ఆయన మహిళా లోకానికి క్షమా పణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## నిబంధన లేకుండా రైతు రుణమాఫీ చేయాలి
### మెదక్ ఎంపి రఘునందన్‌రావు

నంగునూర్, ఆగస్టు 16, ప్రభాతవార్త : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని మెదక్ ఎంపి రఘునందన్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని నంగునూర్‌లో వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపై మొసలి కన్నీరు కారుస్తుందని..ఇచ్చిన హామీలను అమలు చేయడంలో మోసం చేస్తుందన్నారు. రైతు రుణమాఫీ ఎలాంటి షరతులు లేకుండా ఒక్క రేషన్ కార్డుకు ఒకరు ఇంటికొకరు అనే నిబంధన లేకుండా బేషరతుగా రైతులందరికీ రుణ మాఫీ చేయాలన్నారు. రైతులందరికి రుణ మాఫీ చేయకుండా 50 శాతం రైతులకు రుణ మాఫీ చేసి గొప్పలు చెప్పుకోవడం సరికాదన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు గంగాడి మోహన్‌రెడ్డి, పేరాల తిరుపతిరావు, రామిరెడ్డి తదితరులు ఉన్నారు.

## ఇచ్చిన మాటకు కట్టుబడి హరీష్‌రావు రాజీనామా చేయి
### డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్

**చిన్నకోడూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త :** రైతులకు రెండు లక్షల రూపాయాలు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని చెప్పిన ఎమ్మెల్యే హరీష్‌రావు వెంటనే ఇచ్చిన మాటకు కట్టుబడి రాజీనామా చేయాలని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సిఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే ఇచ్చిన మాటకు కట్టుబడి ఆగస్టు 15లోపు రైతులకు రూ. 2లక్షల రుణామాఫీ చేసి చూపించారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందన్నారు. హరీష్‌రావు అర్థం, పర్థం లేకుండా ఆరోపణలు చేస్తూ కల్లబొల్లి మాటలతో మీడియాలో కనిపించడానికి డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. ఇచ్చిన మాటకు కట్టుబడి రాజీనామా చేయకుంటే తిరిగి సమయం వచ్చినప్పుడే ప్రజలే గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 9 నెలల కాలంలోనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ ముందుకు సాగుతుందన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు మీసం మహేందర్‌యాదవ్, గణేష్, కొమ్ము ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## ఆకునూరు బైపాస్ మట్టి రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలి
### సీపీఐ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత

**మద్దూరు(చేర్యాల), ఆగస్టు 16, ప్రభాతవార్త :** చేర్యాల మండల పరిధిలోని ఆకునూరు గ్రామంలో బైపాస్ మట్టి రోడ్డుకు మరమ్మత్తులు చేపించాలని సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం చేర్యాల ఎంపివో మహబూబ్ అలీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ మాట్లాడుతూ ఆకునూరు బిజెఆర్ చౌరస్తా ముదిరాజ్ కాలనీ నుంచి ఆకునూర్ ఊరి చివరి వరకు పూర్వం నుంచి ఉన్న బైపాస్ మట్టి రోడ్డ పూర్తిగా ధ్వంసమై అరగజం లోతు గుంతలు ఏర్పడి ప్రజలకు ఇబ్బందిగా మారిందన్నారు. రోడ్డు వెళ్లలంటే ప్రయాణీకులు జంకుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలన్నారు. ఎంపిఓ సానుకూలంగా స్పందిస్తూ పంచాయతీ కార్యదర్శి పులి బాలయ్యతో మాట్లాడి తాత్కాలికంగా మట్టిపోయించి వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. వెంటనే స్పందించిన ఎంపివోకు సీపీఐ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఈరి భూమయ్య, సిద్దిరాం భద్రయ్య, రాజు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సంతోషి మాత దీవెనలతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలి
### నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి : పూజల హరికృష్ణ

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 16, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ అన్నారు. శ్రావణ శుక్రవారంలో భాగంగా సంతోషిమాత 32వ ద్వాతిన్షతి వార్షికోత్సవంలో ఆయన పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిచి భక్తులకు అన్న దాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంతోషిమాత అమ్మవారి ఆశీస్సులు తెలంగాణ, సిద్దిపేట నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలన్నారు. వర్షాలు బాగా పడి పంటలు మంచిగా పండాలని రైతులు సంతోషాలతో జీవించాలన్నారు. దేవాలయాల అభివృద్ధికి సిఎం రేవంత్‌రెడ్డితో పాటు దేవాదాయ, ధర్మాదాయశాఖ మంత్రి కొండా సురేఖలు కృషి చేస్తున్నారని తెలిపారు. ఆయన వెంట పార్టీ నాయకులు కలీం, బొమ్మల యాదగిరి, సతీష్. లక్ష్మి, బుచ్చిరెడ్డి, అంజిరెడ్డి, మంద పాండు, రాజబాహదూర్‌రెడ్డి, శంకర్, గోపి కృష్ణ, సాంబమూర్తి, మిద్దె రవి, ఎర్ర మహేందర్, రాజిరెడ్డి, అంజిరెడ్డి, మెరుగు రాజు, రాకేష్, ఖన్నా, వనజ, సాయిప్రతాప్, జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి పనుల పరిశీలన

**బెజ్జంకి, ఆగస్టు 16, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన పలు అభివృద్ధి పనులను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు ఒగ్గ దామోదర్ ఆధ్వర్యంలో నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయంలో ఆలయ అభివృద్ధి కేవలం మాటలకే పరిమితమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎమ్మెల్యే డా॥కవ్వంపల్లి సత్యనారాయణ సహకారంతో ఆలయ అభివృద్ధి జరుగుతుందన్నారు. ఆలయ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే డా॥సత్యనారాయణ రూ. కోటి నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులను ప్రారంభించారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, పిఆర్‌ఈఈ సమ్మయ్య తదితరులు ఉన్నారు.

## హరీష్‌రావు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి
### టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 16, ప్రభాతవార్త :** రుణమాఫీ చేయలేరని..కాంగ్రెస్ ప్రభుత్వం రుణ మాఫీ చేస్తే సిద్దిపేట ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరిన హరీష్‌రావు సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేసిందని దమ్ముధైర్యం ఉంటే మాట మీద నిలబడి రాజీనామా చేయాలని టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం డిమాండ్ చేశారు. హరీష్‌రావు రాజీనామా చేయాలని లేదంటే రాష్ట్ర రైతాంగానికి క్షమాపణ చెప్పాలని లేదా అమర వీరుల స్థూపం వద్ద ముక్కు నేలకు రాయాలని ఆయన డిమాండ్ చేశారు. వరంగల్ వేదికగా రైతులకు ఇచ్చిన హామీ మేరకు సిఎం రూ.2 లక్షల రుణమాఫీని విడతల వారిగా మాఫీ చేసి రైతుల పక్షపాతిగా నిలిచారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందన్నారు. గూడులేని నిరుపేదలకు గూడు నిర్మించుకోవడానిఇ నియోజవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేసి ఒక్కొకక్క ఇంటికి రూ. 5లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నారని తెలిపారు. ఆరు గ్యారెంటీలను అమలు చేసి పేదలను ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు నరేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బాయ్స్ ఎడ్యుకేషన్ హబ్‌లో నీటి సమస్య పరిష్కరించాలి
### -యుఎస్‌ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు రవి

**గజ్వేల్ టౌన్, ఆగస్టు 16 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణంలోని బాయ్స్ ఎడ్యుకేషన్ హబ్‌లో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించాలని యుఎస్‌ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రవి అన్నారు. శుక్రవారం బాయ్స్ ఎడ్యుకేషన్ హబ్‌లోని పోస్ట్ మెట్రిక్, ప్రీ మెట్రిక్ హాస్టళ్ళను సందర్శించిన ఆయన విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నీటి సమస్య ఏర్పడడంతో పాఠశాలలోని మూత్రశాలలు మూసివేయడం జరిగిందని, పిల్లలు భోజనం చేసిన తర్వాత ప్లేట్లు కడుక్కోవడానికి సైతం నీరు లేదన్నారు. దీనివల్ల విద్యార్థులు తమ వెంట నీటి బాటిల్స్ తీసుకెళ్ళాల్సిన పరిస్థితి ఉందన్నారు. హాస్టల్‌లో కూడా నీటిని కొనుక్కొని మరీ వంట చేస్తున్న పరిస్థితి ఉందన్నారు. ఆయనతో పాటు యుఎస్‌ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు నాచారం శేఖర్, నాయకులు నరేష్, స్వామి తదితరులు ఉన్నారు.

# కేటీఆర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నిరసనల హోరు
## మాజీ మంత్రి కేటిఆర్ దిష్టిబొమ్మ దహనం


ఘట్‌కేసర్‌లో కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


షాబాద్‌లో కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు


ఆమనగల్లులో కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు


కందుకూరులో కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

**ఘట్‌కేసర్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** మహిళలకు ఉచితబస్సు ప్రయాణంపై బీఆర్‌ఎస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్-సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీ.రామారావు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ ఆదేశాల మేరకు ఘట్‌కేసర్ మున్సిపల్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మామిళ్ల ముత్యాలు యాదవ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన తెలిపి కేటీఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తే ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. మహిళల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తే ఒర్వలేక కేటీఆర్ బస్సుల్లో మహిళలు డ్యాన్సులు చేస్తున్నారంటూ మహిళలను అవమానపరిచేవిధంగా వ్యాఖ్యలు చేయడంపై వారు మండిపడ్డారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొని కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, డీసీసీ కార్యదర్శి ఉల్లి అంజనేయులు, మున్సిపల్ ఉపాధ్యక్షులు కొరుబోతు నాగరాజు, ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, మాజీ వార్డుసభ్యులు కొంతం రాంరెడ్డి, గడీల సంజీవరెడ్డి, రహీముద్దిన్, బొంత వెంకటేశ్, మైనారిటీసెల్ అధ్యక్షులు ఎం.ఎ.ఫారూఖ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎం.శ్రీనివాస్, సేవాదళ్ అధ్యక్షులు రాజారత్నం, నాయకులు దేశం రవీందర్‌గౌడ్, ఎం.అబ్దుల్‌ఖయ్యూమ్, గోరకంటి రవీందర్, విజయ్, రఫీయుద్దిన్, శివ, ప్రశాంత్. కడుపొల్ల రాజు, యాదగిరి, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

### దోమ మండలకేంద్రంలో..

**దోమ, ఆగస్టు 16 ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ మహిళలపట్ల అనుచిత వాఖ్యలు చేయటం దొరహంకారనికి నిదర్శనమని దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కూమర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు దోమ మండల పరిదిలోని దిర్సంపల్లి ప్రదాన చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ మహిళల పట్ల అనుచిత వాఖ్యలకు నిరసనగా కేటిఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. దోమ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మాలి విజయ్‌కూమర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయటం దొరహంకారనికి నిదర్శనమని అన్నారు. ల్లా కాంగ్రెస్ పార్టీ అధికారి ప్రతినిధి రమేష్‌గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బంగ్లా యాదయ్య గౌడ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జయమ్మ, దిర్సంపల్లి గ్రామకమిటి అధ్యక్షులు సత్తయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు, బందయ్య, మల్లేష్, అఖిల్, హరి నాయక్, సోమ్లు పాల్గొన్నారు.

### షాబాద్‌లో..

షాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త : ఉచిత ప్రయాణ సౌకర్యం ద్వారా ప్రయాణించే మహిళలు అల్లికలకు, రికార్డింగ్ డ్యాన్సలకు ఉపయోగిస్తున్నారని కేటీఆర్ చేసిన దిగజారుడు వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జీ పామెన భీంభరత్ అన్నారు. శుక్రవారం షాబాద్‌లో కంది-షాద్‌నగర్ జాతీయ రహదారిపై కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈకార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి పామెన భార్గవ్‌రాం, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు మంగలి చెన్నయ్య, నర్సింలు, నాయకులు రవీందర్, అక్తర్‌పాషా, మాధవరెడ్డి, ఆస్మత్‌పాషా, పెంటారెడ్డి, ఆశ్వక్‌అలీ, రాహుల్‌గుప్తా, నర్సింలు, వెంకట్‌రెడ్డి, శ్రీను, శివకుమార్, రాంచెందర్ తదితరులు ఉన్నారు.

### ఆమనగల్లులో...

**ఆమనగల్లు, ఆగస్టు16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణంలో మహిళల పట్ల మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికాదని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు తెల్గమళ్ళ జగన్ అన్నారు. శుక్రవారం మండల, పట్టణ కాంగ్రెస్‌పార్టీ విభాగాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించింది. ఈమేరకు రాజీవ్ చౌరస్తాలో కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ధనుంజయ్య, వస్పుల శ్రీశైలం, లక్ష్మీకృష్ణనాయక్, మండ్లి రాములు, విజయ్‌నాయక్, ఖాదర్‌ఖాద్రి, అబ్దుల్‌ఖాదర్, బాబా, రవిందర్‌నాయక్, ఎంగలి ప్రసాద్, కరీం, కొండల్, డి. మహేశ్, శేఖర్‌గౌడ్, నర్సింహ్మా, రహీం, కృష్ణనాయక్, మహ్మద్‌రఫీ, చంద్రు, యాదయ్య, కమ్లీ, లక్ష్మి, కేసరి ఉన్నారు.

### కందుకూరులో..

**కందుకూరు, అగస్టు 16, ప్రభాతవార్త:** అర్టీసి బస్సులో మహిళలకు ఉచిత ప్రయానంపై బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఅర్ అవమానపరిచే విదంగా మహిళల అత్మగౌరవం దెబ్బతినే విదంగా మాట్లాడడం దుర్మార్గమని ఈ విషయంలో కెటిఅర్ మహిళలు బేశరతుగా క్షమాపనలు పెప్పాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, క్రిష్ణనాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో మండల పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు కె రాణాప్రతాప్‌రెడ్డి అద్వర్యంలో దర్నా నిర్వహించి కెటిఅర్ చిత్రపటాన్ని తగులబెట్టారు. కాంగ్రెస్ నాయకులు కె పాండురంగారెడ్డి, యస్ జగన్‌యాదయ్య, సుదాకర్‌రెడ్డి, రాంరెడ్డి, కె మదన్‌పాల్‌రెడ్డి, ఈర్లపల్లి శ్రీకాంత్‌రెడ్డి, జగదీష్, శేఖర్, అజీజ్, అప్జల్, జ్నానేష్వర్, కృష్ణ, మల్లేష్, నిరన్‌జన్, నయీమ్, వినోద్ పాల్గొన్నారు.


సత్యసాయి మందిరంలో సామూహిక వ్రతాలు చేస్తున్న మహిళలు


శ్రీకన్యకపరమేశ్వరి ఆలయంలో వ్రతాలు చేస్తున్న మహిళలు

## కన్నుల పండువగా సామూహిక వ్రతాలు

**ఆమనగల్లు, ఆగస్టు16, ప్రభాతవార్త:** శ్రీవరలక్ష్మి వ్రతం పురస్కరించుకుని మహిళలు ఆమనగల్లు మండల కేంద్రంలో శుక్రవారం సామూహిక వ్రతాలు నిర్వహించారు. స్థానిక సత్యసాయి మందిరం, శ్రీకన్యకపరమేశ్వరి దేవాలయంలో వ్రతాలు చేశారు. మందిరంలో శ్రీభగవాన్ శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో సమితి కన్వీనర్ దొంతు శ్రీను అధ్యక్షతన కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో తరలిరాగా దాదాపు 35 మంది సామూహికంగా వ్రతాలు చేసి అమ్మవారిని పూజించారు. శాస్త్రోక్తంగా వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఉదయం నుండి మధ్యాహ్నం వరకు అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు చేశారు. అనంతరం వ్రతాలకు హాజరైన భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో కన్వీనర్ దొంతు శ్రీను, డాక్టర్ దొంతు పుల్లయ్య, దొంతు విశ్వనాథం, ఆమనగంటి సంజీవ్‌కుమార్, కృష్ణారెడ్డి, రాముగోల్డు, ఎన్ఆర్ ప్రభాకర్, గుర్రం సురేష్, మూర్తిగ్యాస్, అప్పం తిరుపతయ్య, బ్రహ్మం, పోలిశెట్టి శ్రీను, నాగిళ్ళ శంకర్, పల్లె అల్లాజీగౌడ్, నారాయణసాగర్, పాపిశెట్టి రాము, దొంతు సంధ్య, శైలజ సైదులుగౌడ్, అలివేలు, అనిత, దొంతు విజయలక్ష్మి, దాస అరుణ, జ్యోతి, సింధు, దాస శ్రీను, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీకన్యకపరమేశ్వరి ఆలయంలో....

పట్టణంలోని శ్రీవాసవికన్యకపరమేశ్వరి ఆలయంలో మహిళలు సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ వీరబొమ్మ రాంమోహన్‌గుప్త ఆధ్వర్యంలో వేడుకలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై సామూహిక వ్రతాలు చేశారు. మహిళలు పాపిశెట్టి కళ్యాణి, బికుమాండ్ల లక్ష్మమ్మ, పాపిశెట్టి శ్వేత, సామల రాధిక, కొత్ర శ్రావణి, రాజమణి తదితరులు ఉన్నారు.

## నేడు శ్రీవీరభద్రస్వామి ఆలయంలో విగ్రహాల ప్రతిష్ట

**శామీర్‌పేట, ఆగస్టు 16, ప్రభాతవార్త** శామీర్‌పేటలోని శ్రీవీరభద్రస్వామి ఆలయంలో శనివారం ఉదయం విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం జరుగనుంది. రెండు రోజుల నుంచి విగ్రహాల ప్రతిష్ట సందర్భంగ ఆలయంలో ప్రత్యేక పూజలు యజ్ఞ, హోమాలు జరుగుతున్నాయి. శ్రీకట్టమైసమ్మ ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ పాలకవర్గం, గ్రామ నాయకుల, ప్రజల చేయూతతో విగ్రహాల ప్రతిష్ట కోసం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శనివారం ఉదయం 10.02గంటలకు ఈ ఆలయంలో శ్రీవీరభద్రస్వామి, శివలింగం, అమ్మవారు, ఆంజనేయస్వామి, నవగ్రహ సీతారామ, గణపతి, ధ్వజస్థంభ, నాగమూర్తి, నందీశ్వర తదితర విగ్రహాల ప్రతిష్ట జరుగుతుందని శ్రీకట్టమైసమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ వి.అశోక్ తెలిపారు. అయితే గురువారం శామీర్‌పేటలోని శ్రీరామాలయం నుంచి శ్రీవీరభద్రస్వామి ఆలయం వరకు విగ్రహాలను గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. భక్తులు ఊరేగింపులో పాల్గొని విగ్రహాలకు నీరు పోసి పూజలు చేశారు. ఈ విగ్రహాల ఊరేగింపు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు, రాష్ట్రకాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్‌లు విగ్రహాలకు పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో గ్రామ ప్రజలు భక్తులు పాల్గొనటం జరుగుతుంది.


విగ్రహాల ప్రతిష్ట సందర్భంగ యజ్ఞహోమం పూజలు జరిగిన దృశ్యం

# విజయ డైయిరీలో ఏమి జరుగుతుంది

## ఎస్ఓటి పోలీస్ దాడులు
## అధికారులకు సమాచారంలేని ఘటన

**మాడ్గుల, ఆగస్టు 16, ప్రభాతవార్త** మాడ్గుల మండల కేంద్రంలో విజయ డైరీని శుక్రవారం విజిలెన్స్ అదికారులు ఎస్ఓటి పోలీసులు తనిఖీ నిర్వహించారనే గుసగుసలు ముమ్మరంగా వినిపిస్తున్నాయి. విజయ డైరీలో రసాయనాలతో కల్తీపాలు తయారవుతున్నాయని సమాచారంతో విజిలెన్స్ అధికారులు ఎస్వోటి పోలీసులు ఈ దాడులు నిర్వహించారా? శుక్రవారం ఉదయం విజయడైరీని సందర్శించి నకిలీపాలు తయారు చేసే పౌడర్ మరియు డైరీ సిబ్బంది చరవాణీలను స్వాధీనం చేసుకుని స్థానిక పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నట్లు సమాచారం. అంతలోనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వకుండా అక్కడి నుంచి విజిలెన్స్ అధికారులు ఎస్ఓటి పోలీసులు తిరిగి బయలు దేరినట్లు సమాచారం. ప్రజాప్రతినిధులు లేదా పై అధికారుల ఒత్తిడి మేరకు అధికారులు సమాచారం ఇవ్వకుండా అక్కడ నుంచి వెళ్లారా అని ప్రజలు చర్చించుకుటున్నారు. ఈ విషయమై విలేకరులు మాడ్గుల విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డిని వివరణ కోరగా నేను హైదరాబాద్‌లో ఉన్నానని విజిలెన్స్ అధికారులు ఎస్ఓటి పోలీసులు వచ్చిన వార్తల్లో నిజం లేదన్నారు. అలాగే మాడ్గుల సిఐ నాగరాజును వివరణ కోరగా అధికారులు వచ్చినట్లు అంటున్నారు తప్ప నాకు ఎలాంటి సమాచారం లేదని బదులిచ్చారు. అసలు విజయ డైరీలో శుక్రవారం ఏమి జరిగింది? విజిలెన్స్ అధికారులు ఎస్ఓటి పోలీసులు స్పందిస్తె గాని పూర్తివివరాలు తెలుస్తాయని మండల ప్రజలు చర్చించుకుటున్నారు.


మాడ్గుల విజయ డైరీ

## మాజీ మంత్రి కెటిఆర్ మహిళలకు క్షమాపణలు చెప్పాలి

**నర్సాపూర్ అగస్టు 16. ప్రభాతవార్త :** మాజీ మంత్రి.టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మహిళల పై చేసిన అనుచిత వాఖ్యలు సరికాదని వెంటనే మహిళామణులకు భహిరంగంగా మాజీ మంత్రి కెటిఆర్ మహిళలకు క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ కాంగ్రెస్ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి లు డిమాండ్ చేశారు. శుక్రవారం మాజీ మంత్రి కెటిఆర్ చేసిన అనుచిత వాఖ్యలకు నిరసనగా నర్సాపూర్ బస్టాండ్ ఎదురుగా కెటిఆర్ ఫ్లెక్సీని దహనం చేశారు. కెటిఆర్ డౌన్‌డౌన్, టిఆర్ఎస్ డౌన్‌అంటు కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ కాంగ్రెస్ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి లు మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి వచ్చిన అనంతరం ప్రజా పాలన సాగిస్తుందన్నారు. ఈమేరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళలకు ఉచిత బస్ ప్రయాణం పై మాజీ మంత్రి కెటిఆర్ చేసిన అనుచిత వాఖ్యలు వెనక్కి తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర నాయకురాలు సుహాసినిరెడ్డి, మాజీ జడ్పిటీసి శ్రీనివాస్ గుప్త, మాజీ ఎంపిపి జ్యోతి సురేశ్‌నాయక్, లలితనర్సింగ్‌నాయక్, మాజీ ఎంపిటీసి మేఘమాల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేషం, పట్టణ అధ్యక్షక్షులు ఆంజనేయులుగౌడ్, పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ రశీద్, మాజీ ఎంపిటిసీ రుస్తుంపేట అశోక్, మండల మహిళా అధ్యక్షురాలు వినోద, మండల ఓబిసి సెల్ అధ్యక్షులు రెడ్డిపల్లి అశోక్‌గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్‌నాయకులు శివప్రసాద్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు సందీప్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షక్షులు అజ్మత్, కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేవుళ్ళపై ప్రమాణంచేసి రుణమాఫీ మొత్తం చేయాలి
### -రైతులను మోసం చేసిన సిఎం రేవంత్‌రెడ్డి
### -మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్, ఆగస్టు 16 (ప్రభాతవార్త):** ప్రభుత్వం ఏర్పడిన వెంటనే డిసెంబర్ 9న రైతు రుణమాఫీ చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట తప్పారని, మరోసారి ఆగస్టు 15 వరకు రాష్ట్రంలో 47 లక్షల మంది రైతులకు రూ.31వేల కోట్లు రూ.2 లక్షల చొప్పున రుణమాఫీ చేస్తానని ప్రగల్భాలు పలికి చేయకపోవడం సిగ్గుచేటని మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రైతు రుణమాఫీ చేయుట అధికారంలో రాకముందు రేవంత్‌రెడ్డి దేవుళ్ళపై ప్రమాణం చేసి మాట తప్పారని విమర్శించారు. కేవలం 22 లక్షల రైతులకు మాత్రమే 17,900 కోట్ల రూపాయల రుణమాఫీచేసి కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపుకున్నారన్నారు. రుణమాఫీ కాని రైతులు బ్యాంకర్ల చుట్టూ తిరుగుతున్నారని, రైతు సంక్షేమం కోసం పనిచేస్తున్నామని చెప్పి రైతుల నడ్డి విరుస్తున్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీ నుండి గెలిచిన ఎనిమిది మంది ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లోకి తీసుకున్నారని, వారిని వెంటనే రాజీనామా చేయించి మరోసారి గెలిపించాలన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో రుణమాఫీ కాని రైతులు నేరుగా తమ ఖాతా నెంబర్, బ్యాంక్ పాస్‌బుక్ తీసుకొని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇవ్వాలన్నారు. అబద్దాలకు కేరాఫ్ అడ్రస్‌గా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని, రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దివాలా అంచుల్లోకి తీసుకుపోయిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఫెయిల్ అయ్యిందని ప్రచారం చేశారని, నేడు వస్తున్న నీళ్లు ఎక్కడి నుండి వస్తున్నాయని స్పష్టం చేశారు. వెంటనే కొండపోచమ్మ సాగర్ నుండి హల్దీ వాగులోకి, కూడవెల్లి వాగులోకి, సంగారెడ్డి కెనాల్‌కు, రామాయంపేట కెనాల్‌కు, దుర్గపల్లి కెనాల్‌కు, జగదేవ్‌పూర్ కెనాల్‌లకు నీటిని వదిలి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, మండల పార్టీ అధ్యక్షుడు బెండె మధు, నాయకులు దుర్గాప్రసాద్, గుంటుకు రాజు, గంగిశెట్టి రవీందర్, కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్, అల్వాల బాలేష్, మల్లేశం, నర్సింగరావు, కో-ఆప్షన్ ఉమ్మర్, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు స్వామిచారి, దయానంద్‌రెడ్డి, వాజిద్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఎంతో ఉపయోగం

**మర్కుక్, ఆగస్టు 16 (ప్రభాతవార్త):** ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేద కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతుందని తాజా మాజీ ఎంపిపి తండ పాండుగౌడ్, మాజీ జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రంలు అన్నారు. మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన మంగి కిషన్ అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఆర్థిక సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.57వేల చెక్కును శుక్రవారం లబ్ధిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, మాజీ నాచారం చైర్మన్ హరిపంతులు, బిఆర్ఎస్ బిసిసెల్ అధ్యక్షుడు మేకల కనకయ్య, నాయకులు రాజేశ్, నరేందర్‌రెడ్డి, కృష్ణాగౌడ్, మేకల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## రుణమాఫీపై సిఎం మాటలు దిగజారుడుకు నిదర్శనం
### -బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి

మర్కుక్, ఆగస్టు 16 (ప్రభాతవార్త): ఏకకాలంలో రూ.40వేల కోట్ల రుణమాఫీ చేస్తామని దేవుళ్ళపై ప్రమాణం చేసిన సిఎం రేవంత్‌రెడ్డి మూడు విడతలుగా రుణమాఫీచేసి తీరా సగానికి సగం రైతులకు కోత పెట్టడం ఆయన దిగజారుడు తనానికి నిదర్శనమని మర్కుక్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రం మర్కుక్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రైతులకు రుణమాఫీ కింద రూ.31వేల కోట్లు మాత్రమే మాఫీ చేసి మిగతా డబ్బులకు కోత పెట్టారని, దీంతో రుణమాఫీ కాని రైతులు ఎంతో దిగులు చెందుతున్నారని విమర్శించారు. రుణమాఫీలో కొర్రీలు పెట్టడం కారణంగా లక్షలాది మంది రైతులకు రుణమాఫీ వర్తించలేదని, దీనికి పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించాలని డిమాండ్ చేశారు. రైతులకు రేవంత్‌రెడ్డి సర్కార్ చెప్తున్నది ఒకటి చేస్తుంది మరొకటని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు. నేటికి కూడా రైతు భరోసా వేయకుండా ప్రభుత్వం రూ.7500 కోట్లను రుణమాఫీకి మళ్ళించి రైతులకు పెట్టుబడి సాయం డబ్బులు ఇవ్వకుండా తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.2 లక్షల వరకు రుణమాఫీ అయిపోయిందని సిఎం గొప్పలు చెప్పుకోవడం పట్ల రైతులు ప్రభుత్వంపై దుమ్మెత్తిపోస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఆత్మ కమిటీ సభ్యుడు సంతోష్‌రెడ్డి, నాయకులు లక్ష్మారెడ్డి, మహేష్, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పదిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు అందజేత

**నారాయణఖేడ్, ఆగస్టు 16ప్రభాతవార్త:** 2007 సంవత్సరం నుంచి 2024 వరక పదోవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు నగదు బహుమతులను అందజేశారు. గురువారం 78 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నారాయణఖేడ్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కుమ్మరి పరమేష్ విద్యార్థిని విద్యార్థులకు నగదు బహుమతులను అందజేశారు. తుర్కాపల్లి పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సహించేందుకు ఈ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతిలో మంచి నైపుణ్యం కలిగిన విద్యార్థులకు గత16 సంవత్సరాల నుంచి నగదు రూపకంగా అందజేయడం జరిగింది. మొదటి బహుమతిగా దిడ్డి నిఖితకు రూ.11 వేలు , రెండవ బహుమతిగా ఉప్పరి నందినికి రూ.5వేలు, మూడవ బహుమతిగా దిడ్డి నందినికి రూ.2500కి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ నగదు బహుమతులను అందజేశారు. విద్యార్థులు కష్టపడి ముందుకు సాగి తల్లిదండ్రులు, గురువులు, పాఠశాలకు పేరు ప్రఖ్యాతాలు సాధించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.